# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



చంద్రబాబు నేతృత్వంలో స్వర్ణాంధ్ర ఆవిష్కృతం

సంపుటి:01 సంచిక:06 ఆదివారం అక్టోబర్ 20, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana

# అంతు చిక్కని ఓ గాయని ఆత్మకథ

ప్రణమ్యా మాతృదేవతాః "ప్రత్యేకంగా ఏదో ఒకరోజున మాత్రమే కాకుండా అనుక్షణం మహిళ ను గౌరవించే ఏకైక సమాజం భారతీయ సమాజం. మాతృదేవోభవ అంటూ అమ్మను తొలిదైవంగా భావించింది భారతీయ సమాజం.మాతృవత్పరదారేషు - పరస్త్రీని కన్నతల్లిగా భావించాలని ఉద్భోధించింది భారతీయ సమాజం. ఎక్కడ మహిళలు గౌరవింపబడుతారో అక్కడ దేవతలు సంచరిస్తుంటారని తెలియజెప్పింది భారతీయ సమాజం. కుటుంబాన్ని తద్వారా సమాజాన్ని సంస్కరించే గురుతరమైన బాధ్యతను గృహిణిగా మహిళకు అప్పజెప్పింది మన భారతీయ సమాజం. భూమితో బాటు సమస్త ప్రకృతిని మాతృ స్వరూపంగా భావించి ఆరాధిస్తుంది మన భారతీయ సమాజం. నరకాసుర సంహారంలో పరమాత్ముడికి సహాయపడి మహిళ సబల అని నిరూపించింది మన సత్యభామ. తను ఎంతగానో ప్రేమించి, అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు శ్రీరామచంద్రుడిని ధర్మరక్షణ నిమిత్తం అడవులకు పంపిం చింది మన కౌసల్య. రాముడిని అనుసరించి అన్ని కష్టాలు అనుభవించినా మనోధైర్యానికి ప్రతీకగా నిలిచిన అమ్మ సీత. దుష్ట ఆక్రమణకారుల నుండి దేశాన్ని , సమాజాన్ని రక్షించడం కొరకు తన కుమారుడు శివాజీని వీరుడిగా

తీర్చిదిద్దింది జిజియామాత.కాకతీయ మహా సామ్రాజ్యం పునాదులు కదిలించాలని చూసిన శత్రుమూకల పీచమణచి మహాసామ్రాజ్ఞగా వెలుగొందిన వీరనారి రుద్రమదేవి. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని భుజాన శిశువు, చేతిలో ఖడ్గాన్ని ధరించి ఆంగ్లసైన్యంతో వీరోచితంగా పోరాడింది వీరనారి ఝాన్సీలక్ష్మి.ఒక్క వాక్యంలో చెప్పాలంటే సృష్టి ఆదిగా మహిళలకు విశేషమైన, గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించింది భారతీయసమాజం. అన్నిరంగాలలో రాణించి కీర్తిప్రతిష్ఠలు గడించారు మన మాతృమూర్తులు. దేశ, ధర్మ రక్షణలో అగ్రస్థానాన్ని ఆక్రమించారు మన మహిళలు.ఎక్కడ స్త్రీలను పూజిస్తారో, అక్కడ దేవతలు కొలువై ఉంటారని మన పెద్దలు చెబుతుంటారు.. భారతీయ సమాజంలో మహిళలకు మొదటి నుంచీ ఉన్న గౌరవనీయ స్థానం ఇది.. పురుషులతో సమానంగా, ఇంకా చెప్పాలంటే కాస్త ఎక్కువ ప్రాధాన్యతే మహిళలకు ఉంది. మన దేశాన్ని భారత మాతగా కొలుస్తున్నాం.. మన పురాణాలను గమనించినట్లైతే దుర్గామాత, పార్వతి, పోచమ్మ ఎల్లమ్మ తదితర దేవతలను శక్తికి ప్రతీకగా, సరస్వతి, లక్ష్మిలను చదువు, సంపదకు గుర్తులుగా పూజిస్తాం..దురదృష్టవశాత్తు మన దేశంపై విదేశీయుల దండయాత్రలు మొదలయ్యాక పరిస్థితి మారింది.. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది.. మరోవైపు మూఢనమ్మకాలు పెరిగాయి.. దీంతో స్త్రీలను ఇంటికే పరిమితం చేయడం మొదలు పెట్టారు.. అయినా రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీభాయి, చెన్నమ్మ తదితర వీర వనితలు తమ శక్తి సామర్ధ్యాలను చాటుకున్నారు..ఇక ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా దూసుకుపోతున్నారు.. రాజకీయ, పరిపాలన, వ్యాపార రంగాల్లో ఎందరో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారు.. అయినా ఎక్కడో లోపం.. ఇవన్నీ పైపై మెరుగులేనా అనిపిస్తుంది. పొద్దున్నే పేపర్ తెరచినా, టీవీ ఛానళ్లు చూసినా ప్రముఖంగా కనిపించే వార్తలు బాధను కలిగిస్తుంటాయి.. మహిళలపై వివక్ష దారుణంగా కొనసాగుతోంది.. బాల్య వివాహాలు, అవిద్య చాలా మేరకు తగ్గినా, మహిళలపై అత్యాచారాలు, హింస, వరకట్న వేధింపులు చూస్తుంటే మనం నిజంగా అనాగరికులమేనా అనే సందేహం కలుగుతుంది.. సామాజికంగా, రాజకీయంగా వివక్ష దారుణంగా ఉంది.. రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్ల పుణ్యమా అని పదవులు మహిళలకు దక్కినా పెత్తనం మాత్రం పురుషులదే.. అత్యున్నత స్థానంలో ఉన్న మహిళలదీ ఇదే దుస్థితి.. మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు మాత్రం మోక్షం కలిగే పరిస్థితి కనిపించడంలేదు..మనం ఆధునికులం అని చెప్పుకుంటున్నాం.. కానీ మన ఆలోచనా విధానం పూర్తిగా అనాగరికంగా ఉంది.. స్త్రీని భోగ వస్తువుగానే చూస్తున్నాం.. మహిళల కట్టు, బొట్టు గురుంచి కామెంట్ చేయడం గౌరవప్రదం అనిపించుకోదు.. పురుషుల వస్త్రధారణ మారినట్లుగానే మహిళలదీ మారుతోంది అని నా అభిప్రాయం.. ఈ విషయంలో స్త్రీలను ఎంత తప్పు పడుతున్నామో, పురుషులకూ అంతే బాధ్యత ఉంది.. మనం భారతీయులం అనే విశిష్ట గుర్తింపును నిలుపుకునేందుకు మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.. అసలు మహిళల హక్కులు, గౌరవం, ప్రాధామ్యాల విషయంలో పోరాటాలు చేసే దుస్థితి ఎందుకు?.. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.. సృష్టిలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమే.. ఏ ఒక్కరు లేకున్నా ప్రకృతి అనేది ఉండదు.. పురుషులకన్నా ఏ విధంగానూ స్త్రీ తక్కువ కాదు..మార్పు అనేది మన కుటుంబాల నుంచే రావాలి.. మన ఇళ్లలోని మహిళా మూర్తులను గౌరవించాలి.. ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా చదివించాలి.. వారు స్వశక్తిపై ఎదిగేందుకు తోడ్పడాలి.. అప్పుడే సమాజం మారుతుందని భావించిన ఓ తండ్రి చిన్నతనం నుండి తన గారాల పట్టికి గానాన్ని నేర్పిస్తూ, గాయనిగా చూడాలన్న కోరికను, సార్థకం చేసుకున్నాడు.అలా అల్లారుముద్దుగా పెరిగిన గాయని జీవితం ప్రగాడంగా సాగుతున్న సందర్భంలో, ఒక అనుకోని దుస్సంఘటన జరిగింది.ఆ దుస్సంఘటన వివరాల్లోకి వెళితే..... గాయపడ్డ గాయని సహజంగా తండ్రి నుంచి పాటలను నేర్చుకుని, తన పాటలను వివిధ స్టేజీల మీద వినిపిస్తూ జీవనాన్ని కొనసాగిస్తూ ఉన్న నేపథ్యంలో అది గ్రహపాటో, తొందరపాటు, అవివేకమో, ఆనాడు తన కుటుంబంలోని పరిస్థితుల దృశ్యం తాను వ్యక్తిగతంగా కొత్తగా వచ్చిన గాయకుడు గానానికి పరవశించిపోయి, పరిచయం, స్నేహం, ప్రేమ, పెళ్లి వరకు వెళ్లి తన కుటుంబాన్ని తను విచ్చిన్నం చేసుకునేందుకు కూడా సిద్ధపడే స్థాయికి దిగజారిపోయే విధంగా కౌతా కళా రంగం భ్రమలు కురిపించింది. ఏ గాయకుడితో తన గానాన్ని కలిపి ఆలపిస్తే శృతిలయల సంగమం బాగుంటుందని భావించిన అతి కొంత కాలంలోనే, ఈ గాయపడ్డ గాయనికి ఘోరమైన నిజాలు తెలిసినప్పటికీ, గుండెని రాయి చేసుకొని

బరువెక్కిన హృదయంతో, ప్రేమ అనే వ్యామోహంతో, భరించటానికి సిద్ధపడిన కూడా ఆ భగవంతుడు ఆ గాయకున్ని, ఈ లోకానికి, గాయపడ్డ గాయనికి దూరం చేశాడు. తదనంతరం పరిణామ క్రమంలో తన మనసుకు కలిగిన గాయాన్ని మాన్పించుటకు, అనేక స్నేహితులు, పెద్దలు, తల్లిదండ్రులు, కట్టుకున్న భర్త ఆదరణతో అడుగడుగునా అండగా నిలబడటంతో ధైర్యం కోల్పోకుండా గాయనిగా ఎదుగుతూ వస్తుంది. సహజంగా గాయనీ గాయకుల మనస్తత్వాలు ఎలా ఉన్నప్పటికీ సమాజంలో తమకు బాధలు ఎన్ని ఉన్నా దిగమింగుకొని ప్రేక్షకులను సంతోషపెట్టాలి. కాబట్టి చిరునవ్వు, ఆప్యాయత, అనురాగం, అందరితో కలిసి ఉన్నట్లు నటించాల్సి ఉంటుంది. ఇది ఎవరు అవునన్నా-కాదన్నా యదార్థం.

మిగతా 2లో

ఈ ఆత్మకథలో ఆడదానికి
అవమానాలు ఎన్నో.....
అండగాఉన్నామంటూనే ,
ఉండకపోగా అవమానాలు యేల..!
గాయపడ్డ గాయని చేసిన తప్పేంటి..!
గాయపడ్డ గాయని గాయాలు కూడా
బాధ కలిగించలేదా..!
గాయపరిచిన గాయానికి గోడకుర్చీ నే
సరైన శిక్ష నా..!
గాయాలతో వెళ్లినా రక్షక బట్టులకు
రక్తపు మరకలు కనిపించలేదా..!
రక్త గాయాలు చూసి రక్షించలేని
పోలీసులు ఎందుకు..!
పెప్పర్స్ ప్రే కొట్టడమే పెద్ద నేరమా..!
మరి నాడు లగడపాటికి
ఏ శిక్ష వేశారు..!
నేడేందుకు గాయపడ్డ గాయనిపై
మచ్చ వేస్తున్నారు..?!
ఇదే నా చట్టం, ధర్మం, న్యాయం..!
ఏది న్యాయం?! ఏది
అన్యాయం?!"



కృష్ణ సింధు,
ప్రజాభూమి ప్రతినిధి,
కల్చరల్ అండ్ క్రైమ్



-రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణప్రతిష్ట చేశాం

-అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు... కానీ రూ.లక్ష కోట్లవుతాయని పదేపదే గత పాలకుల అబద్ధాలు

-విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం...

-కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటుతో అభివృద్ధి చేస్తాం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతిలో రాజధాని పున:నిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం

## రాష్ట్రాభివృద్ధి కోసమే విజన్ 2047

# 420లకు నా విజన్ అర్థంకాదు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :- 'అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ట చేశాం. వారసత్వంగా వచ్చిన భూములను భవిష్యత్ తరాల కోసం ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు, అమరావతి నిర్మాణం కోసం నేను ఒక్క పిలుపిస్తే 34,241 ఎకరాలను 29,881 మంది రైతులు ఇచ్చారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత మనదే. రాష్ట్రం కోసం రైతులు భూములు ఇస్తే, గడిచిన ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టింది. రాణీరుద్రమ దేవిలా మహిళలు పోరాడారు. మీరు పడ్డ కష్టాలు చూశాను. నేను కూడా జోలెపట్టి మీ కోసం పోరాడాను. అమరావతి రైతులను గత ప్రభుత్వం అడుగడుగునా అణగదొక్కింది. న్యాయస్థానం నుంచి దేవస్థానం కార్యక్రమం చేపడితే అన్నం తిన్నివ్వలేదు. అడగడుగునా వేధించారు. ఈ పవిత్రమైన పుణ్యభూమిని శక్తి కాపాడింది. నాడు సాక్షాత్తు ప్రధాన మంత్రితో శంకుస్థాపన చేశాం. అన్ని దేవాలయాల నుంచి పవిత్ర జలాలు, మట్టి తెచ్చి ఇక్కడ శంకుస్థాపన చేసి పునీతం చేశాం. ఎంతమంది రాక్షసులు వచ్చినా అమరావతిని కాపాడిన చరిత్ర రైతులదే' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధానిలో నిర్మాణ పనులు ముఖ్యమంత్రి శనివారం పున:ప్రారంభించారు. రాయపూడి వద్ద జీ ప్లస్ 7 విధానంలో నిర్మించ తలపెట్టిన సీఆర్డీయే కార్యాలయం గత ప్రభుత్వంలో నిలిచిపోయింది. దాని నిర్మాణ పూర్తి చేసేందుకు పనులు ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... ఆర్థిక రాజధానిగా విశాఖ...కర్నూలులో హైకోర్ట్ బెంచ్రాష్ట్ర విభజన సమయంలో కనీసం మనకు రాజధాని కూడా లేదు. ఈ ఆఫీస్ ను సెక్రటేరియట్ గా భావించి పని చేశాం. కొత్తం రాష్ట్రం అనేక సమస్యలు ఉన్నాయి...16 శాతం లోటు బడ్జెట్ తో పాలన ప్రారంభించాం. ఉద్యోగులను కూడా హైదరాబాద్ నుండి రెండేళ్లలోనే అమరావతికి తీసుకొచ్చాం. రాళ్లు రప్పలున్న హైదరాబాద్ ప్రాంతంలో సైబరాబాద్ నగరాన్ని నిర్మించాం. దేశంలోనే నెంబర్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం. ఎవరూ ఊహించని రోజుల్లోనే 8 లైన్ల ఔటర్ రింగ్ రోడ్ నిర్మించాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5 వేల ఎకరాలు ఇస్తామంటే విమర్శించారు. ఈనాటి కోసం కాదు భవిష్యత్ కోసమని ఆలోచించాం. ఇప్పుడు అమరావతిలో రూ.160 కోట్లతో జీ ప్లస్ 7 భవనం నిర్మిస్తున్నాం. 121వ రోజున ఈ భవనాన్ని ప్రారంబిస్తాం. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి.

మిగతా 2లో

## జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కేబినెట్ తీర్మానం

రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ కేబినెట్ తీర్మానం

తీర్మానానికి ఆమోదం తెలిపిన లెఫ్టినెంట్ గవర్నర్

కేంద్రంతో చర్చించేందుకు త్వరలో ఢిల్లీకి సీఎం ఒమర్ అబ్దుల్లా

2

## వాతావరణ మార్పులు అందరిపై ప్రభావం చూపుతున్నాయి

ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీజేఐ

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వంతో ప్రజలు కలిసి పని చేయాలని వ్యాఖ్య

ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యమన్న సీజేఐ చంద్రచూడ్



## విశాఖలో లోకేష్ ప్రజాదర్బార్

2

## రాష్ట్రంలో కుప్పకూలిన ప్రజారోగ్య వ్యవస్థ

విజయనగరం జిల్లాలో అతిసార మరణాలపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి





## కడప జిల్లాలో దారుణం.. యువతిపై పెట్రోలు పోసి నిప్పు

2లో

ప్రజాభూమి

## కడప జిల్లాలో ..యువతిపై పెట్రోలు పోసి నిప్పు

ప్రజాభూమిప్రతినిధి,బద్వేల్

కడప జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తనను ప్రేమించడం లేదని ఇంటర్మీడియట్ విద్యార్థినిపై ఓ ప్రేమోన్మాది పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన బద్వేల్ లో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బద్వేల్ పట్టణంలోని రామాంజనేయ నగరకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అదే ప్రాంతానికి చెందిన జక్కల విగ్నేష్‌కు పరిచయం ఉంది. శనివారం కళాశాలకు బయలుదేరిన విద్యార్థినిని మాట్లాడాలని విగ్నేష్ బైక్‌పై ఎక్కించుకొని సెంచరీ ప్లేవుడ్ దగ్గర గల నిర్మాణుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మంటలు తాళలేక బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యార్థిని 108లో కడప రిమ్స్‌కు తరలించారు. విగ్నేష్‌కి వివాహమై భార్య గర్భవతిగా ఉన్నట్టు సమాచారం. అయితే ఈ ఘటనకు ప్రేమ వ్యవహారమే కారణమని.. విద్యార్థిని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కేబినెట్ తీర్మానం

న్యూఢిల్లీ:జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఒమర్ అబ్దుల్లా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం తెలిపారు. రాష్ట్ర హోదా అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లడానికి ఈ కేబినెట్ సమావేశం అంగీకారం తెలిపింది. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన అంశంపై కేంద్రంతో చర్చించేందుకు సీఎం ఒమర్ అబ్దుల్లా త్వరలో ఢిల్లీ వెళతారని అధికారులు తెలిపారు.నవంబర్ 4న తొలి శాసన సభా సమావేశం జరగనుంది. ఈ మేరకు కేబినెట్ సమావేశం నిర్ణయించింది. ప్రొటెం స్పీకర్‌గా ముబారిక్ గుల్‌ను నియమించేందుకు కేబినెట్ సిఫారసు చేసింది. పూర్తిస్థాయి స్పీకర్‌ను ఎన్నుకునే వరకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వాతావరణ మార్పులు అందరిపై ప్రభావం చూపుతున్నాయి

న్యూఢిల్లీ:మత్స్యకారులు, రైతులు, సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్లై రచించిన 'ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుతం అక్టోబర్, డిసెంబర్‌లో వర్షాలు కురుస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రాష్ట్రంతో పాటు ప్రజలు కలిసి పని చేయాలన్నారు.వాతావరణంలో మార్పులతో అన్ని వర్గాలు నష్టపోతున్నాయన్నారు. వాతా వరణ మార్పు సంపన్నులను మాత్రమే ప్రభావితం చేయడం లేదని, సమాజంలోని వారం దరికీ నష్టమే అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఏ రాష్ట్ర పర్యావరణాన్ని పరిరక్షిస్తుందన్నారు. అడవులను, వన్యప్రాణులను రక్షించాలని నిర్దేశిస్తుందన్నారు. ఆర్టికల్ 51ఏ(జీ) ప్రకృతిని రక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని చెబుతోందన్నారు.ప్రకృతి గురించి పొందిన జ్ఞానాన్ని, మన గతంలోని పాఠాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు.

## విశాఖలో లోకేష్ ప్రజాదర్బార్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:

విశాఖలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై స్వయంగా మంత్రిని కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు.ఎలాంటి ఆధారం లేని తమకు టిడ్కో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజయనగరం జిల్లా బొద్దూరుకు చెందిన వావిలపల్లి హేమలత కోరారు. ఏపీ టూరిజం కార్పొరేషన్‌లో తనకు ఉద్యోగం కల్పించాలని బొద్దూరుకు చెందిన వావిలపల్లి వేణుగోపాలరావు విజ్ఞప్తి చేశారు. 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని డీఎస్సీ 1998 టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుచేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని విశాఖకు చెందిన దేవగుప్త రమేష్ కోరారు. మీ-సేవ సీఎస్ సీ సెంటర్ లాగిన్ ఐడీని పునరుద్ధరించాలని గొల్లలపాలెంకు చెందిన కే.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమి విక్రయించి తమను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని విశాఖకు చెందిన ఆర్.లక్ష్మి కోరారు. దివ్యాంగురాలైన తన కుమార్తెకు గత ప్రభుత్వం పెన్షన్ నిలిపివేసిందని, తిరిగి పునరుద్ధరించాలని విశాఖకు చెందిన పుక్కళ్ల అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో కుప్పకూలిన ప్రజారోగ్య వ్యవస్థ

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డయేరియా బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. విజయనగరం జిల్లాలో డయేరియా విజృంభిస్తోంది. తాజాగా మరో ఇద్దరు మృతిచెందడంతో మృతుల సంఖ్య 11కు చేరుకుంది. డయేరియా మరణాలపై వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజారోగ్య వ్యవస్థను కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల వైయస్ జగన్ ప్రభుత్వ తీరును ఎక్స్ వేదికగా ఎండగట్టారు. రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయిందనడానికి విజయనగరం జిల్లా గుర్ల మండలంలో ప్రబలిన అతిసార ఘటనలే ప్రత్యక్ష ఉదాహరణ. 11 మంది చనిపోయినా, వందల సంఖ్యలో బాధితులున్నా చంద్రబాబుగారి ప్రభుత్వం నిద్ర వీడడంలేదు. సమీపంలోనే ఉన్న విజయనగరం, విశాఖపట్నంల్లో మంచి ఆస్పత్రులు ఉన్నా స్థానిక పాఠశాలలోని బెంచీలమీద చికిత్స అందించడం దారుణం. నాణ్యమైన అత్యవసర వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. లిక్కర్, ఇసుక స్కాంల్లో నిండామునిగిపోయిన ప్రభుత్వ పెద్దలు ప్రజల కష్టాలను గాలికొదిలేశారు. ఇప్పటికే 104, 108 వ్యవస్థలు దెబ్బతిన్నాయి. బాబుగారు వచ్చాక వీరికి సరిగా జీతాలు కూడా రావడంలేదు. ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయిపోయింది. దాదాపు రూ.1800 కోట్ల బకాయిలు గత మార్చినుంచి పెండింగ్‌లో పెట్టారు. ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎత్తివేశారు. జీరో వేకెన్సీ పాలసీకి మంగళంపాడారు. సీహెచ్‌సీల్లో స్పెషలిస్టు డాక్టర్లను తీసివేశారు. విలేజ్‌క్లినిక్స్, పీహెచ్‌సీలను నిర్వీర్యంచేశారు. ఫ్యామిలీ డాక్టర్ ఊసేలేదు. ప్రభుత్వాసుపత్రుల్లో నాడు-నేడు పనులు నిలిచిపోయాయి. కొత్త మెడికల్ కాలేజీలను అస్తవ్యస్తం చేశారు. స్కాంలు చేస్తూ అమ్మడానికి సిద్ధమవుతున్నారు. తనవారికి కట్టబెట్టేందుకు చంద్రబాబుగారు వాటిని ప్రయివేటుపరం చేస్తున్నారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పులు ప్రజల ప్రాణాలమీదకు వస్తున్నాయి. ఇప్పటికైనా తక్షణ చర్యలు తీసుకోవాలి. డయేరియా బాధిత గ్రామాల్లో మంచి వైద్యం, తాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి.

## సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు అమలు చేస్తారు

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:

సూపర్‌సిక్స్ హామీల అమలుకు ముహూర్తం ఎప్పుడని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఎన్నికల హామీల అమలును కూటమి ప్రభుత్వం విస్మరించింది. సూపర్ సిక్స్ హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో సామాన్యులకు ఇసుక దొరకడం లేదు. విశాఖలో రూ.10వేలు, విజయనగరంలో రూ.7 వేలకు ఇసుక దొరకాలి. ఇప్పుడు దొరుకుతోందా? ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బొత్స మండిపడ్డారు. శనివారం విశాఖలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వానికి హామీలపై ఆరు నెలలు సమయం ఇద్దమనుకున్నాం.ఆరు నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైంది.ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు అమలు చేస్తారు.సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత ఎన్నికల గురించి మాట్లాడుతున్నారు.రెండున్నర ఏళ్లు మాత్రమే అధికారంలో ఉంటుందని చంద్రబాబు చెపుతున్నారు.వైయస్ఆర్‌సీపీ పాలనలో పది వేల రూపాయాలకు వచ్చే ఇసుక నేడు 15 వేల లభిస్తుంది.ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పినా కూడా గత ప్రభుత్వం కంటే ఎక్కువ ధరకు ఇసుక అమ్ముతున్నారు.గత ప్రభుత్వ హయాంలో సినరేజ్ చార్జీలు రూ.375 వసూలు చేసేవారు.సినరేజ్ డబ్బులు ప్రభుత్వానికి ఆదాయ రూపంలో వచ్చేవి.కూటమి ప్రభుత్వం టన్నుకు 375 రూపాయలు సినరేజ్ వసూలు చేయకపోయినా టన్ను ఇసుక రేటు తగ్గలేదు.ట్రాక్టర్‌తో ఉచిత ఇసుక అనేది గత ప్రభుత్వ హయాంలో కూడా ఇచ్చేవారు.టీడీపీ ప్రభుత్వం హయంలో కొత్తగా ఏమీ ఇవ్వలేదు.మద్యం ధరలు తగ్గిస్తామని చెప్పారు, ఎక్కడ తగ్గించారు.నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటాయి.తల్లికి వందనం, రైతు భరోసా ఒక్కరికైన ఇచ్చారా.ఖరీఫ్ ముగుస్తున్నా ఒక్క పైసా రైతు ఖాతాల్లో పడలేదు.అగ్గిపెట్టెలకు కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వాన్ని నేను ఎప్పుడూ చూడలేదన్నారు.

## అంతు చిక్కని ఓ గాయిని ఆత్మకథ

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో గాయపడ్డ గాయనిని ఓదారుస్తున్నామని, మనసులో వంకర బుద్ధి పైకి వల్లమాలిన ప్రేమ చూపిస్తూ, ఆ గాయపడ్డ గాయని గాయానికి మందు పూసే ప్రయత్నం చేయకపోగా ఓవైపు కాసులు రాబట్టుకునే ప్రయత్నం మరోవైపు గాయనికి జరిగిన గాయాన్ని పెద్దది చేస్తూ తమ పబ్బం గడుపుకుంటూ వస్తున్న పెద్ద మనుషుల ముసుగులో ఉన్నవారు, ఈ కళా రంగంలో అనేకమంది ఉన్నారు. అయితే అసలే జీవితంలో కోలుకోలేని, చెరిపితే చెరిగిపోని మచ్చను తగిలించుకున్న గాయపడ్డ గాయనికి వందలాది మంది సమక్షంలో గానాన్ని వినిపిస్తుండగా, తాను ఒక గాయనిగా చలామణి చేయించుకుంటున్న ఓ మహిళ దాడి చేసి దారుణంగా హింసించి భావించటం జరిగింది. వీటన్నిటికీ సాక్ష్యాలు ఉన్నాయి. గాయపడ్డ గాయనిని ఈ గాయని మళ్లీ ఎందుకు గాయపరిచిందో తెలియదు. జరిగిన దురదృష్టకర సంఘటనకు గాయనీ-గాయక లోకంలో ఉన్న ఏ ఒక్కరు కూడా ఆ సంఘటనను ఖండించకపోగా సానుభూతి కూడా చూపలేని దౌర్భాగ్య స్థితికి కళా రంగం చేరుకుంది. ఈ దుస్థితిని కౌతాకు కూతవేటు దూరంలో ఉన్న పోలీసులను ఆశ్రయించిన ఫలితం దక్కకపోగా, రక్త గాయాలతో రక్షక బటుల ఎదుట నిలబడితే, గాయపరిచిన గాయనికి గోడకుర్చీతో సరిపెట్టేశారు. తెలిసో తెలియకో సమాజం ఏమనుకున్నా సరే గాయపడ్డ నాటి నుంచి, ఆనాటి గాయకుడికి సంబంధించిన బంధువులు, స్నేహితులు అనేక కుట్రలు చేస్తున్న విషయాలు తెలిసి, ఆత్మ రక్షణ కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులకు లోబడి న్యాయ పరిధికి అనుసంధానంగా పెప్పర్ స్ప్రే ఎప్పుడూ కూడా తన హ్యాండ్ బ్యాగ్ లో పెట్టుకోవాల్సిన ధారుణ స్థితి కొనసాగుతూనే ఉండటం, ఆ గాయని చేసుకున్న కర్మనా...? నాడు తగిలిన గాయానికి, యే మందు పూసినా ఉపసమనం ఈ లోకంలో లేదు. కానీ నిన్న గానాన్ని వినిపిస్తున్న సందర్భంలో సంబంధం లేని గాయని కౌతా ,వేదికకు రావటం అక్కడ చూసిన పరిస్థితులు అనుమానకరంగా ఉండి జాగ్రత్త పడేలోపే సమాజం సిగ్గుపడే విధంగా, అది అహంకారమా పొగరా లెక్కలేని తనమా లేక ఒక క్రూరత్వమా తెలియదు కానీ నిస్సిగ్గుగా ఆ గాయని దాడి చేయడం అత్యంత హేయమైన చర్య. స్త్రీ జాతికి కళంకితం తెచ్చే విధంగా దాడి చేసిన సందర్భంలో దాడిని ప్రతిఘటించలేక తనకు ప్రాణ రక్షణ లేదని భావించి ఆత్మరక్షణలో భాగంగా పక్కన ఉన్న పెప్పర్ స్ప్రే ను ఉపయోగించడం జరిగింది. అదేమీ నేరము కాకపోయినా దాన్ని కూడా నేరముగా చిత్రీకరించే ప్రయత్నాలు చేశారు ఈ పోలీసులు. ఇక్కడ గాయపడ్డ గాయని తన ప్రాణ రక్షణ కోసం పెప్పర్ స్ప్రే వాడుట పెద్ద శిక్షగా భావించినట్లయితే, ఆనాడు రాష్ట్ర విభజనకు సంబంధించి ఉభయసభల్లో దేశ రాజధానిలో దేశం మొత్తం చూస్తున్నప్పటికీ కాంగ్రెస్ ఎంపీ బిల్లుని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా పెప్పర్స్ స్ప్రే వాడితే దేశమే కాక ప్రపంచమే నిద్రపోయింది. అయినా ఆ లగడపాటికి ఎలాంటి శిక్ష వేయలేదు. ఆ సంఘటనపై ఆ పార్టీ నాయకత్వం కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆయనపై ఎలాంటి మచ్చా వేయలేదు. అయినా ఆ బిల్లుని ఆపలేకపోయాడు కానీ నేడు ఇక్కడ పెప్పర్ స్ప్రే వాడకపోయి ఉంటే ప్రాణాలు పోలేవని గ్యారెంటీ ఇచ్చే అవకాశాలు కానీ, అవునని చెప్పే దమ్ము కలిగిన వారు ఎవరైనా ఉన్నారా అని భూతద్దం పెట్టి వెతికినా దొరకక పోయారే ఆ గాయపడ్డ గాయనికి. ఇవన్నీ తెలిసిన పోలీసులు కూడా నిర్లక్ష్యం చేయడంతో అసహనం, ఆవేదన, అంతుచిక్కని వ్యధ, ఆలోచనకు దక్కని స్థితి ఎదురు కావడంతో, ఇక న్యాయం దక్కదని నిరాశతో, ఇంకెన్ని గాయాలు తగిలించుకోవాలి, ఈ జీవితం అవసరమా అని భావించి తన ఆత్మ కథను డైరీలో మొదటి పేజీ మొదటి సంతకంతో మొదలుపెట్టి ఎన్ని పేజీలు రాసిన అంతుచిక్కని ఆవేదనతో ఆఖరి పేజీ వరకు అన్ని వివరాలు అందరి పాత్రలను అందరి పేర్లను అందుకు గల కారణాలను అక్షరాల రూపంలో రాసి ఆత్మ కథకు అంతం పలుకుదామని అనుకునే లోపు గాయపడ్డ గాయనికి ఈ లోకంలో ఇంకెన్ని గాయాలు అవ్వాలని రాసిపెట్టి ఉందో తెలియదు కానీ, ఆ ఆత్మకథ అంతం అవ్వకుండా ఓ శక్తి ఆపగలిగింది. ఆ శక్తి ,ఆమె కుటుంబ సభ్యులు అనుకోవచ్చు ఆమె స్నేహితులు శ్రేయోభిలాషులు కావచ్చు, ఆమెను అనుక్షణం అధైర్య పడకుండా స్ఫూర్తినిచ్చిన ఎందరో గొప్పవారు కావచ్చు. ఇలాంటి దురదృష్టకర సంఘటన ఏ గాయనికే కాదు, ఈ భూమి మీద ఉన్న "ఆడ" అనే రెండు అక్షరాల పదానికి ప్రమాదం వాటిల్లకూడదని, ఆ గాయపడ్డ గాయని తన గాథను ఈ విధంగా తెలియపరుస్తుంది. ఇది అంతులేని కథ లేక ఇంకేమైనా అనుకోవచ్చునెమో....!

## 420లకు నా విజన్ అర్థంకాదు

మొదటిపేజీ తరువాయి

ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని... రాష్ట్రంలో ప్రతిచోటా చెప్పా. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని చెప్పాను. అమరావతే రాజధాని అని విశాఖ, కర్నూలు వాసులతో ఒప్పించాను. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. ఇటీవల మేం మళ్ళీ అధికారంలోకి వచ్చేసరికి అప్పులు తప్ప ఏమీ కనిపించలేదు. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలి. రైతులకు కౌలు పెండింగ్ నిధులు 170 కోట్లు ఇచ్చాం...రూ.225 కోట్లు త్వరలో ఇస్తాం. భూమిలేని వ్యవసాయ కూలీలకు పెన్షన్ అందిస్తున్నాం.‘ అని అన్నారు.లక్ష కోట్టు ఖర్చు అంటూ తప్పుడు ప్రచారం ‘రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని.. తమవద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు...భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం. ఉపాధికి కేంద్రం... పేద ప్రజలకు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి అమరావతి గని లాంటిది. అలాంటి అమరావతిని పట్టుకుని స్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. చెన్నై, హైదరాబాద్ నీళ్లొచ్చాయి. జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్ల వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు. అమరావతికి ఎంతో పవిత్రత ఉంది..ఇది దేవతల రాజధాని. కొత్త రాజధానికి అమరావతి పేరు బాగుంటుందని ఆనాడు రామోజీరావు చెప్పారు. అమరావతికి విట్, ఎస్ ఆర్ ఎం, అమృత్ వర్సిటీలు వచ్చాయి. ఎక్స్ఎల్ఆర్ఐ యూనివర్సిటీ కూడా వస్తుంది. లా స్కూలు కూడా ఏర్పాటవుతుంది. దేశంలో టాప్-10 విద్యాసంస్థల బ్రాంచ్ లు ఇక్కడికి రావాలి.

హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలని కేంద్రాన్ని అడిగా. అమరావతికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. అను కున్న సమయంలోగా పనులన్నీ పూర్తి చేయా లని కోరుతున్నా. అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్లలో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా. మరో రెండువారాల్లో పోలవ రం పనులు పునఃప్రారంభం అవుతా యి. గత పాలకులు రోడ్లు కూడా తవ్వేశారు.’ అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సుందర నగరంగా అమరావతి నిర్మాణం ‘వంశధార, గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు.

విధ్వంసం పోయింది...నిర్మాణం ప్రారంభ మైంది. విధ్వంసం శాశ్వతం కాదు...అరాచకం శాశ్వతం కాదు...మనం చేసే మంచి పనులే శాశ్వతం. దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది. గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడు తోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. మంత్రు లు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా అధికారు లు, న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. అనుకున్న సమ యానికి నిర్మాణాలు పూర్తి చేస్తాం. 8,603 కి.మీ సీఆర్డీయే, 217 చ.కిమీ పరిధిలో రాజధాని ఉంటుంది. 16.9 చ.కి పరిధిలో కోర్ కేపిటల్ ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీ.తో ఓఆర్ఆర్ వస్తుంది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు.

రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం. ఇందులో అమరావతిని ప్రారంభించాం. పోలవ రం 72 శాతం పూర్తి చేస్తే...వాళ్లొచ్చాక డయాఫ్రం వాల్ దెబ్బతీశారు. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తుకు 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కానీ విమర్శించిన వాళ్లే 420 లు అయ్యారు. నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు...తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్...యాక్ట్ లోకల్... .ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి. గత ఐదేళ్లు ఏ రాక్షసుడు ఎప్పుడు వస్తాడో తెలియక ప్రజలు భయంతో బతికారు, కానీ ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛగా, ఆనందంగా ఉన్నారు. ప్రజలు ఇచ్చిన గెలుపుతో రాష్ట్ర పరపతి పెరిగింది. టీడీపీ, జనసే, బీజేపీ కలిసి పోటీ చేశాయి...మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలని. రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. నా రాజకీయ జీవితంలో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు. రాష్ట్రం నుండి భూతం పోయిందని ఏమరపాటుగా ఉండకుండా ఆ భూతాన్ని శాశ్వతంగా దూరం చేయాలి.’ అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు నేతృత్వంలో స్వర్ణాంధ్ర ఆవిష్కృతం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :

రాజధాని అమరావతి పనులు పున:ప్రారంభంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో స్వర్ణాంధ్ర ఆవిష్కృతం కావడం తథ్యమని ఆమె ధీమా వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతి అని, దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారంతా రాజధాని నిర్మాణంపై ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ... సీఎం చంద్రబాబునాయుడు అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి చర్యలు తీసుకోవడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిలో ఆనందం నెలకొందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు అమరావతి రాజధానిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, శనివారం రాజధాని పనులకు శ్రీకారం చెట్టారన్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి ముందుకొచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో, రాజధాని నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టడడంపై మంత్రి



హర్షం వ్యక్తంచేస్తూ...ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. మరో వైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2,800 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. త్వరలోనే పోలవరం పనులు కూడా ప్రారంభం కానున్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం పనులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్...దేశంలోనే అగ్రస్థానంలో ఉండడం ఖాయమన్నారు. గడిచిన అయిదేళ్ల జగన్ పాలన ఏపీ వాసులకు పీడకలగా మారిందన్నారు. కేవలం బటన్ నొక్కడం తప్ప మరే ఇతర అభివృద్ధి పనులు చేపట్టకుండా, రాష్ట్రాన్ని అథోగతి పాల్జేశారని మండిపడ్డారు. అసమర్థ జగన్ పాలన ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్లు వెనక్కిమళ్లిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అధికారం చేపట్టడం వల్ల ఏపీకి పూర్వవైభవం వచ్చిందన్నారు, అభివృద్ధిని, సంక్షేమానికి జోడు గుర్రాల్ల మాదిరిగా సీఎం చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారని మంత్రి సవిత ఆ ప్రకటనలో కొనియాడారు.

3 ఆదివారం , అక్టోబర్ 20, 2024
Sunday, October 20, 2024
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

# డ్రోన్ సమ్మిట్ లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం, అక్టోబర్ 22,2024 న పునమిఘాట్, బబ్బురి గ్రౌండ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న డ్రోన్ సమ్మిట్లో జరగబోవు డ్రోన్ షో ఏర్పాట్లను పరిశీలించారు. కృష్ణానది తీరంలో డ్రోన్ షో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, ప్రజారోగ్య విభాగాన్ని ఆదేశించారు. ఘట్ల వద్ద ఉన్న రైలింగ్ లను సరి చూసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు, మొక్కలు నాటే అవకాశం ఉన్న ప్రదేశాలలో మొక్కలను నాటి హరితాన్ని పెంచాలని హార్టికల్చర్ విభాగాన్ని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, జాయింట్ డైరెక్టర్ అమృత్ మరియు పి ఓ యూ సి డి ఇంచార్జ్ డాక్టర్ లత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఇంజనీరింగ్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణానది పరివాహిక ప్రాంత ప్రజలను సురక్షితమైన ప్రదేశాలకు తరలించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

వరద హెచ్చరికల కారణంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ను 24 గంటలు అందుబాటులో ఉంచుతున్నట్టు ప్రజలు తమ ఫిర్యాదులను అంద చేయవచ్చని, లోతట్టు ప్రాంత ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు తరలిరావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రివర్ కన్సర్వేటర్ కృష్ణ సెంట్రల్ డివిజన్ విజయవాడ వారి సమాచారం మేరకు ప్రకాశం బ్యారేజ్ లో ప్రస్తుతం నీటిమట్టం 57,500 క్యూ సెక్కూ ఉండగా, పులిచింతల ప్రాజెక్టు డ్యాం నీటిమట్టం లక్ష క్యూసెక్కులకు పెరగగా, అందుకు అను గుణంగా ప్రకాశం బ్యారేజ్ నీటిమట్టం కూడా శనివారంకి లక్ష క్యూసెక్కులకు పెరిగే అవకాశాలు ఉన్నందున కృష్ణానది పర్వాహిక ప్రాంతాలులో నివసిస్తున్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని సూచించారుఈ సందర్భంగా శాఖధిపతులతో మాట్లాడుతూ వరద హెచ్చరిక సంబంధించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతిక్షణం అప్రమత్తంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసు కోవాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. వరదల సంబంధించి ప్రజలు ఎటువంటి సాయం కావాలన్నా, ఫిర్యాదులు ఉన్న 8181960909 నంబర్కు వాట్సఅప్ ద్వారా తెలుపవచ్చని, 0866-2427485, 0866-2424172 నంబర్లకు కాల్ చేయవచ్చని కమిషనర్ తెలిపారు

# హామీల అమలుకు 6 నెలల టైమ్ ఇద్దామనుకున్నాం

## కానీ, మూడు నెలలకే నిలదీసే పరిస్థితి తీసుకొచ్చారు
## రెండున్నరేళ్లలో మళ్లీ ఎన్నికలన్న సీఎం చంద్రబాబు
## అందుకే ఆ గడువు మూడు నెలలకు కుదించాం
## బొత్స సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:

రాష్ట్రంలో యథేచ్ఛగా ఇసుక, మద్యం మాఫియాలు పని చేస్తున్నాయని శాసన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ప్రభుత్వం సరైన కసరత్తు చేయకుండానే ఇసుక, మద్యం పాలసీలు ప్రకటించిందని, అందుకే ఆ రెండింటి అమలులో పిల్లిమొగ్గలు వేస్తోందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని ఏయే మద్యం బ్రాండ్స్ తొలగించారు?. అలాగే మద్యం ధరలు ఎంతెంత తగ్గించారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ అంతులేని దోపిడి, ఎమ్మెల్యేల అరాచకాలు కొనసాగుతున్నాయని, నిత్యావసరాల ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని ఆక్షేపించారు.

విజయనగరం జిల్లా గుర్ల మండలంలో కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే డయేరియాకు 11 మంది బలయ్యారని బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. గ్రామంలోని నీటి సరఫరా పనులను గుప్పిట్లో పెట్టుకోవడం కోసం స్థానిక కూటమి పార్టీల నేతల మధ్య ఆధిపత్య పోరు కారణంగానే మంచినీరు కలుషితం అయిందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లో మెడికల్ క్యాంప్లు ఏర్పాటు చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని, వ్యాధితో చనిపోయిన వారి కుటుంబాలకు వెంటనే పరిహారం అందజేయాలని బొత్స సత్యనారాయణ కోరారు.

ఉచిత ఇసుక అని ప్రకటించి రోజుకో రకంగా ప్రజలు, నిర్మాణ రంగ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇప్పుడు సీనరేజ్ రద్దు అని ఆర్భాటంగా ప్రకటించినా, దాని వల్ల కలిగే ప్రయోజనం పదుల రూపాయల్లోనే అని గుర్తు చేశారు. ఇసుక ధర వేలల్లో ఉండగా, ఊరట పదుల్లోనే ఉందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక విక్రయాల వల్ల ఏటా రూ.750 కోట్ల ఆదాయం వచ్చిందన్న ఆయన, ఇప్పుడు ఆ ఆదాయం పోగా, ఇసుక ధర కూడా దారుణంగా పెరిగిందని గుర్తు చేశారు. లారీ ఇసుక రూ.9 వేలలోపు ఎప్పుడందిస్తారో చెప్పాలని కోరారు.

మద్యం విక్రయాలపై వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై దారుణ విమర్శలు చేసిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత అవే బ్రాండ్లను, అదే ధరకు అమ్ముతోందని మండలి విపక్షనేత ప్రస్తావించారు. నిత్యావసరాల ధరలు మండుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అసలు ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో కూడా అర్థం కావడం లేదని అన్నారు.

ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాల్సి ఉన్నప్పటికీ, గ్రామాల్లో ఎక్కడా ఆ పరిస్థితి లేదని, ప్రైవేటు దుకాణాల్లో ఎక్కువ ధరలకు రైతులు కొనుగోలు చేయాల్సిన దుస్థితిని రాష్ట్రానికి తెచ్చారని బొత్స మండిపడ్డారు. తల్లికి వందనం సహా సూపర్ సిక్స్ హామీలన్నీ ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ఆరు నెలలు వరకు వేచి చూసి ప్రశ్నిద్దామనుకున్నామని, కానీ ఇప్పుడు పరిస్థితులు చూశాక, మూడు నెలలకే కౌంట్‌డౌన్ మొదలు పెట్టామని మండలి విపక్ష నేత స్పష్టం చేశారు. ఐదేళ్లు పాలించే అవకాశం లేదని, రెండున్నరేళ్ల తర్వాత జమిలీ ఎన్నికలు వచ్చే వీలుందని సీఎం చంద్రబాబు తన పార్టీ నేతల సమావేశంలో వ్యాఖ్యానించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాము కూడా బాధ్యత గల విపక్షంగా ఆరు నెలల గడువును కుదించి, మూడు నెలలకే హామీల అమలుపై నిలదీయాలని నిర్ణయానికి వచ్చామని ఆయన వెల్లడించారు.

# ప్రశాంతంగా ముగిసిన పదిహేనవ రోజు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఉపాధ్యాయ అర్హత పరీక్షలలో భాగంగా పదిహేనవ రోజు అనగా 19/10/2024 తేదీన ఉదయం, మధ్యాహ్నం పేపర్-2ఏ సాంఘిక శాస్త్ర విభాగంలో అభ్యర్థులకు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలలో మొత్తం 23219 మందికి గాను 20350 మంది అభ్యర్థులు అనగా 87.64 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 68 సెంటర్లలో జరిగిన పేపర్-2ఏ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల అర్హత పరీక్షకు 12867 మందికి గాను 11184 మంది అనగా 86.92 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం 63 సెంటర్లలో జరిగిన పేపర్-2ఏ సాంఘిక శాస్త్ర అభ్యర్థుల ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు 10352 మందికి గాను 9166 మంది అనగా 88.54 శాతం మంది హాజరయ్యారు. పదిహేనవ రోజు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి ఏపీ టెట్ కన్వీనర్ శ్రీ ఎం.వి. కృష్ణారెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# రాష్ట్రంలో పారదర్శకం గా ఉచిత ఇసుక అమలు: నాణ్యమైన మద్యం రూ..99కే

### ఇసుక, మద్యం లో దోపీడి జరిగిందని జగన్ రెడ్డి మొసలి కన్నీరు కార్చున్నారు
### -మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:



జగన్మోహన్ రెడ్డి ఇసుక, మద్యం లో దోపీడి జరిగిందని మొసలి కన్నీరు కార్చున్నారని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం తెలగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూలై 8వ తేదీన ఉచిత ఇసుక అమలు చేశాం. గత ఐదేళ్లు అక్రమ ఇసుక ద్వారా రూ. 1000కోట్లు జగన్ రెడ్డి దోచుకున్నారు.. నేడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఉచిత ఇసుక రాష్ట్ర ప్రజలకు అందించడం జరుగుతోంది. గతంలో ఎద్దుల బండికి మాత్రమే ఉచిత ఇసుక రవాణా ఉండేది..మా ప్రభుత్వంలో ట్రాక్టర్ ఉచిత ఇసుకకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ వేసుకొని ఉచిత ఇసుకను తాడేపల్లి ప్యాలెస్ కి తీసుకెళ్లమని ఆయన అన్నారు. గత ఐదేళ్లు మైనింగ్ విధానాన్ని కూడా భ్రష్టు పట్టించారు. భవన నిర్మాణ కార్మికులను సర్వ నాశనం చేశారు. వైసీపీ హయాంలో తాడేపల్లి ప్యాలెస్ కి ఆదాయం వచ్చింది తప్ప రాష్ట్రానికి ఆదాయం రాలేదుని మండిపడ్డారు.. అక్రమంగా ఇసుక తవ్వకాలు చేయడం వలన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వైసీపీ నాయకులకు రూ. 100 కోట్లు జరిమానా విధించడం నిజం కాదా ? వైసీపీ తొత్తులుగా పని చేసిన కలెక్టర్లను కోర్టులకు వెళ్లేలా చేసి సంజాయిషీ చేప్పుకునేలా జగన్ రెడ్డి చేశారు. కంటెంట్ ఆఫ్ కోర్టు కింద నోటీసులు ఇచ్చింది వాస్తవం కాదా ? ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ద్వారా సెమీ మెకానిజం పెట్టి కోట్ల రూపాయల ఇసుకను దోపిడీ చేసింది నిజం కాదా ? వైసీపీ చేసిన అనైతిక విధానాల వలన 130 రీచ్ లు సీజ్ చేశారు. దీంతో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. వందల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వైసీపీ చేసిన అరాచకాలు వలన ఎన్జీటీ కఠిన తరమైన నిర్ణయాలు తీసుకుంది. దీంతో అన్నీ రీచ్ లు తెరవలేకపోతున్నాము. 80 లక్షల టన్నుల ఇసుక ఉందని వైసీపీ అసత్యాలు చెబుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 35 లక్షల టన్నుల మాత్రమే ఇసుక అందుబాటులో ఉంది. ఆన్లైన్ పోర్టల్ లో ఏపీ శ్యాండ్ మేనేజ్మెంట్ సిస్టం పెట్టి గ్రామ సచివాలయాల ద్వారా కూడా ఇసుకను అందిస్తున్నాము. 8 జిల్లాల్లో డీసెటిటేషన్ పాయింట్లను ప్రారంభించాము. సామాన్యుడికి ఉచిత ఇసుక వెళ్లాలి. కొన్ని జిల్లాల్లో అసలు రీచ్ లు లేవు. సీనరేజ్ ద్వారా వచ్చే 264 కోట్ల ఆదాయాన్నికూడా రద్దు చేశాము.రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నాశనం అవ్వడానికి కారణం జగన్ రెడ్డి కాదా..? మీ ధనదాహానికి ప్రజల రక్తాన్ని పీల్చి డబ్బులు దోచుకుంది వాస్తవం కాదా..? ఏ రాష్ట్రంలో లేని విధంగా మద్యం నూతన పాలసీని పారదర్శకంగా అమలు చేస్తున్నాం. మీ స్వార్థం కోసం ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేసి సెబ్ పేరుతో అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డులేకుండా చేసుకోవడం నిజం కాదా? మద్యం తయారీ నుండి రిటైల్ అమ్మకాల వరకు అన్ని వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకొని ప్రభుత్వ షాపుల పేరుతో దోచుకున్నది నిజం కాదా? జగన్ రెడ్డి విషపూరిత మద్యం వల్ల రాష్ట్రంలో లక్షలు మందిపైగా ప్రాణాలు కొల్పొయారు..40లక్షల మంది అనారోగ్యపాలైయ్యారు. ప్రభుత్వ షాపుల్లోనే ఎమ్మార్పీ ఉల్లంఘనలు 930 కేసులు నమోదు అయిన మాట వాస్తవంకాదా..? 856 కల్తీ మద్యం కేసులు వైసీపీ హాయాంలో నమోదు అయిన మాట వాస్తవం కాదా..? ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నాన్ డ్యూటీ పేయిడ్ 20కేసులు నమోదు.. మద్యం షాపుల్లో ఆర్థిక అవకతవకలపై 45కేసులు.. రూ.2.63కోట్ల అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా..? . గంజాయి, డ్రగ్స్ ఆదాయం పెంచుకోవడానికి బీర్ల రేట్లు పెంచిన..మీరు నీతి కబుర్లు చెబుతున్నారా.. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఈ. ఎన్. ఏ పరీక్షలు 6దశల నుంచి 13దశలకు పెంచాం. పొరుగు రాష్ట్రాల్లో ఉన్న, దేశ వ్యాప్తంగా ఉన్న మద్యాన్ని ఏపీలో అందుబాటులో ఉంచేలా నూతన పాలసీ తీసుకొచ్చాం. రూ.99 కే క్వార్టర్ మద్యం అందించే ప్రయత్నం చేస్తున్నాం. ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ని కూడా బలోపేతం చేస్తాం. డిఎడిక్షన్ సెంటర్స్ రిహ్యాబిటేషన్ ద్వారా అవైర్నెస్ ప్రోగ్రామ్ కూడా చేపడతాం. జగన్ ఆదాయం పోయింది కాబట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. లాటరీల్లో ఎక్కడా తప్పు జరగలేదు. వైసీపీ నాయకులకు కూడా షాపులు వచ్చాయి. చాలా పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టాం. వైసీపీ నాయకులు చేసిన అరాచకాలు వలన ప్రజలు నష్టపోయారు. వైసీపీ హయాంలో మద్యం వ్యవస్థను భ్రష్టు పట్టించారు. ప్రభుత్వంపై బురదజల్లితే మీరే నష్టపోతారని మంత్రి మండిపడ్డారు.

# కృష్ణమ్మ చెంత భారీ డ్రోన్ షోకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఈ నెల 22న సాయంత్రం 6.30 గం. నుంచి 8 గం. వరకు సాంస్కృతిక సంరంభం.
- డ్రోన్ సమ్మిట్-ప్రత్యేక కార్యక్రమాల విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి.
- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా
- కార్యక్రమానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ ఎస్వీ రాజశేఖరబాబు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ (క్రైం)

రాష్ట్రాన్ని డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సదస్సు నిర్వహించనుందని.. ఇందులో భాగంగా 22వ తేదీ సాయంత్రం 6.30 గం. నుంచి 8 గం. వరకు కృష్ణమ్మ ఒడ్డున కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనుందని.. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాల విజయవంతానికి కృషిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా ఆదేశించారు.డ్రోన్ సదస్సు-భారీ డ్రోన్ షోపై శనివారం కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు.. ఉన్నతాధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఈ నెల 22, 23న రెండురోజుల పాటు సదస్సు జరుగుతుందని.. అదే విధంగా 22వ తేదీ సాయంత్రం పున్నమిఘాట్-బబ్బూరి గ్రౌండ్స్ వరకు కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమం జరగనుందన్నారు. ఇందులో భాగంగా దేశంలో గతంలో ఎన్నడూలేని విధంగా అయిదువేలకు పైబడి డ్రోన్లతో భారీ డ్రోన్‌షో ఉంటుందని.. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వి-అన్‌బీటబుల్, లేజర్ బీమ్ షో, గ్రాండ్ ఫైర్ వర్క్స్, మ్యూజిక్ బ్యాండ్ తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమం సాఫీగా జరగడానికి నియమించిన ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రితో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులుతో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, డెలిగేట్స్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి అంశంపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. వీవీఐపీ, వీఐపీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. అతిథులకు సీటింగ్ అరేంజ్‌మెంట్ సరైన విధంగా ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు వసతి తదితరాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా బోట్లతో పాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని నిధి మీనా ఆదేశించారు.

**పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం: సీపీ రాజశేఖరబాబు**

డ్రోన్ సదస్సు-భారీ డ్రోన్‌షో, కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమాల విజయవంతానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమాల నిర్వహణకు కృషిచేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. కృష్ణానది తీరంలో కార్యక్రమాలు జరిగే ప్రాంగణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అతిథులు, ప్రజలు చేరుకునేందుకు వీలుగా పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వీవీఐపీ, వీఐపీ, జనరల్ పబ్లిక్ వారీగా పార్కింగ్, బ్యారికేడింగ్ పైనా ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు వివరించారు. అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు రాజశేఖరబాబు తెలిపారు.సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సమన్వయ సమావేశం అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర తదితరులు బబ్బూరి గ్రౌండ్స్‌తో పాటు పున్నమిఘాట్ ప్రాంతాలను పరిశీలించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# నిత్యావసర వస్తువులు పక్కదారి పడితే 6ఏ చట్టం ద్వారా కఠిన చర్యలు

- రేషన్ డీలర్ల నియామకల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టండి.
- ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్, కందిపప్పు, ఉల్లి విక్రయాలు.
- ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా.



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపిణీచేసే నిత్యావసర వస్తువుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించబోమని అక్రమలకు పాల్పడితే 6A చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసు కోవాలని జిల్లాలో నూతన రేషన్ దుకాణాల ఏర్పాటుకు డీలర్ల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్, కందిపప్పు, ఉల్లి విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సంబంధిత అధికారులను ఆదేశించారు. నిత్యావసర వస్తువుల పంపిణి డీలర్ల నియామక ప్రక్రియపై శనివారం ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ అధికారులతో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ ప్రజాపంపిణి వ్యవస్థపై అధికారులు మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్డుదారులకు పంపిణి చేయాల్సిన నిత్యావసర వస్తువులను సకాలంలో ప్రతి ఒక్కరికి పంపిణి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యావసర వస్తువులు పక్కదారి పడుతున్నట్లు గుర్తిస్తే ఉపేక్షించేది లేదని 6A చట్టం ద్వారా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గత మూడునెలలలో నిత్యావసర వస్తువుల పంపిణిలో అవకతవకలకు పాల్పడిన వారిపై 6A చట్టం కింద 54 కేసులను నమోదు చేయడంతో పాటు 627 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. రెవిన్యూ అధికారులు వారి పరిధిలో రేషన్ దుకాణాలలో ప్రతి వారం తనిఖీలు నిర్వహించి రేషన్ దుకాణాల నిర్వహణపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నిత్యావసర వస్తువుల పంపిణి వాహనాల (ఎండియు)లపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు సజావుగా పంపిణి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్డుదారుల సౌకర్యార్థం 800 కార్డులు పైపడిన రేషన్ దుకాణాన్ని రెండు దుకాణాలుగా విభజించి రేషన్ పంపిణి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అదనంగా 82 రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయవలసి ఉంద న్నారు. రేషన్ దుకాణాల ఏర్పాటుకు డీలర్లను నియమిం చవలసి ఉందని ఇందుకు సంబంధించి రెవిన్యూ డివిజ నల్ అధికారులు వారి పరిధిలో ఏర్పాటు చేయనున్న కొత్త డీలర్ల నియామకానికి ఈ నెల 20న నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 5న వ్రాతపరీక్ష నిర్వహించడం జరుగుతుందని అనంతరం 7వ తేదీన మౌఖిక పరీక్షలు నిర్వహించి అర్హులైన డీలర్ల నియామక ప్రక్రియ 12వ తేదీన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రేషన్ దుకాణాలలో బియ్యంతో పాటు జొన్నల పంపిణి

నిత్యావసర సరుకుల పంపిణిలో భాగంగా రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు జొన్నల పంపిణికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా సంబంధిత అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ దుకాణాలలో కార్డుదారులకు బియ్యంతో పాటు మూడు కేజీల వరకు జొన్నలను ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కార్డుదారులు వారి అభిరుచి మేరకు బియ్యానికి బదులు మూడు కేజీల వరకు జొన్నలు ఉచితంగా పొందే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. జొన్నల పంపిణీకి అవసరమైన ఇండెంట్ లు డీలర్ల నుంచి సేకరించి పంపిణికి సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లలో నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో భాంగా జిల్లాలోని అన్ని రైతు బజార్లలో వంట నూనెలు, కందిపప్పు, ఉల్లి, అందుబాటులో ఉంచి ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లలో రూ.125 ధర ఉన్న పాముయిల్ ను 110 రూపాయలకు, 135 రూపాయల ధర ఉన్న సన్ ఫ్లవర్ ఆయిల్ ను 124 రూపాయలకు, కిలో 150 రూపాయలకే కందిపప్పు వినియోగదారులకు విక్రయించేలా పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, డిఆర్వో వి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ శు భం,
పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, డీఎస్వో పాపారావు, ఆర్డీవోలు కె. చైతన్య, మాధురి, మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# కాల్ మనీ గ్యాంగ్ అరెస్ట్




ప్రజాభూమి, ఏలూరు జిల్లా...

అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి అప్పుకట్టకపోతే వారి ఇళ్లలోకి దౌర్జన్యంగా చొరబడి ఇళ్లలోని వస్తువులను, మోటార్ సైకిళ్ళను దౌర్జన్యంగా ఎత్తుకుపోతు, మహిళలను లైంగికంగా వేధిస్తూ, ప్రజలను పీడిస్తున్న ముఠా...ఈ ముఠాలో మరో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులుగత కొంతకాలంగా ఏలూరు మరియు పరిసర ప్రాంతాల్లో ప్రజలకు మేడపాటి సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి కొంత మంది అనుచరులను ముఠాగా ఏర్పాటు చేసుకుని అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి ప్రజల వద్ద నుండి తిరిగి అధిక మొత్తంలో వడ్డీకి వడ్డీ, చక్రవడ్డీలను కలిపి అసలుకు 20 శాతం పైగా చెల్లించకపోతే , అప్పు తీసుకున్న వారిని ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, వారి ఇళ్లలోకి దౌర్జన్యము గా వెళ్లి మోటారు సైకిళ్ళు, ఏసీలు తీసుకు పోవడం, మహిళల పట్ల లైంగిక వేధింపులు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతూ, ఎవరైనా ఎదురు తిరిగితే వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న విషయం పై ఏలూరు రూరల్, ఏలూరు టౌన్ 1, 2 ,3 మరియు టి.నరసాపురం, ముసునూరు పోలీస్ స్టేషన్ లలో కలిపి మొత్తం 07 కేసులు నమోదు అయ్యాయి.ఈ కేసులో ముద్దాయిలు అయిన గూడవల్లి విద్యాసాగర్, మహమ్మద్ అఖిల్ రెహమాన్ లను గతములో అరెస్టు చెయ్యడం జరిగింది.కాగా ఇదే కేసులో నిందితులుగా ఉన్న మరో ముగ్గురిని ఈ రోజు అనగా 19.10.2024 వ తేదినాడు పోలీసువారు అరెస్టు చేసారు.

నిందితులను పట్టుకున్న పోలీసుసిబ్బంది

ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ .సత్యనారాయణ నిడమర్రు ఇన్స్పెక్టర్ ఎం.సుభాష్ సబ్-ఇన్స్పెక్టర్.మదీనా బాషా టీం సభ్యులు మోహన్ కృష్ణ, నాగార్జున, లక్ష్మినారాయణ, ఎస్.నాగరాజు మరియు మరొక టీం ఇంచార్జ్ అయిన ఇన్స్పెక్టర్ .ఆది ప్రసాద్ సిబ్బంది

# ' కోట "మండలంలో 25న పిజిఆర్ ఎస్ కార్యక్రమం ఎంపీడీవో సరళ కుమారి



ప్రజాభూమి, కామవరపుకోట

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ ఈ నెల 25 పీజీ ఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని ఎం సరళ కుమారి ప్రకటనలో తెలిపారు. కామవరపుకోట చెక్పోస్ట్ వద్ద ఉన్న శ్రీ చిన్నది రాజప్ప ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 9:00 నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు

# జీవో నెం. 3 కు చట్టబద్ధత కల్పించాలి



ప్రజా భూమి, జీలుగుమిల్లి

జీవో 3 పునరుద్ధరణ, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటులో భాగంగా ఏలూరు జిల్లా గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఈరోజు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ని క్యాంప్ ఆఫీసులో కలిసి వినతి పత్రం అందజేశారు. జీవో నెంబర్ 3 రద్దు కావడం వలన రిజర్వేషన్లు లేకపోవడంతో గిరిజన అభ్యర్థులు పక్క రాష్ట్రమైన తెలంగాణలో రిక్రూట్మెంట్ల ద్వారా జరిగిన అన్యాయం స్పష్టంగా అర్థమైంది. అదేవిధంగా మన రాష్ట్రంలో ఇప్పుడు నిర్వహిస్తున్న డీఎస్సీ కూడా అదేవిధంగా అమలయితే గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుంది కాబట్టి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే లోపు జీవో నెంబర్ 3 ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ పై స్పష్టత ఇవ్వాలని లేని ఎడల గిరిజన ప్రాంత యువతీ యువకులకు తీరని అన్యాయం జరుగుతుందని వివరించడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సానుకూలంగా నావల్ల వీలైన అంతా కృషి నా తరపున చేస్తాను. ఈ విషయంపై నా యొక్క పూర్తి మద్దతు మీకు ఎప్పుడూ ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు కోటం. లక్ష్మణరావు, నూనె. శివాజీ, తెల్లం అజయ్, కారం నవీన్ కుమార్, తొడం నాగరాజు, కారం బేబీ శ్యామల, మడకం సంధ్యారాణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# వెల్ఫేర్ హాస్టల్ ను తనిఖీ చేసిన చింతలపూడి మెజిస్ట్రేట్




ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలంలోని బొరంపాలెంలో డి.సి టి.డి.ఉన్నత పాఠశాలను మరియు హెబ్రోను హాస్టల్లో చింతలపూడి మేజిస్ట్రేట్ సిహెచ్ మధుబాబు ఆకస్మిక తనిఖీ చేశారు పాఠశాలను పరిశీలించి విద్యార్థులను బోధన విధానంపై తనిఖీ చేసి పలు సూచనలు చేశారు అనంతరం హాస్టల్ లోని పరిసరాలు టాయిలెట్లు వసతి భోజన సదుపాయాలను పరిశీలించారు ఆయనతోపాటు టి నరసాపురం ఎస్ఐ జయ బాబు సిబ్బందితో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళలో పాటించే అంశాలపై అవగాహన సదస్సు

ప్రజాభూమి శంఖవరం :

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వరి సాగు చేస్తున్న రైతులు ధాన్యం విక్రయించే సమయంలో పాటించాల్సిన ప్రమాణాలపై రైతులకు, వ్యవసాయ సిబ్బందికి శంఖవరం మండల వ్యవసాయాధికారి పడాల గాంధీఅవగాహన కల్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో శనివారం ఎఓ గాంధీ ఆధ్వర్యంలో జిల్లా పౌర సరఫరా సంస్థ సిబ్బంది కిషోర్, సురేష్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శంఖవరం మండలంలోని శంఖవరం, కొంతంగి, కత్తిపూడి, అన్నవరం గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ళు చేయడం జరుగుతుందన్నారు. వీటిలో సాధారణ రకం వరికి క్వింటా ఒకటికీ 2300 రూపాయుల చొప్పున, ఏ గ్రేడ్ వరి రకానికి 2320 రూపాయుల చొప్పున మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఓ గాంధీ సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, విఆర్వోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రైతులు పాల్గొన్నారు.



# కాకినాడ-శ్రీకాకుళం మధ్య సహజవాయువు పైప్‌లైన్ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టండి

**- గెయిల్ మార్కెటింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.**



ప్రజా భూమి, ఏలూరు

కాకినాడ-శ్రీకాకుళం మధ్య ఏర్పాటు చేస్తున్న సహజవాయువు పైపులైన్ ప్రాజెక్టు పనుల బాధ్యత తీసుకుని, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గెయిల్ మార్కెటింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ ను ఏలూరు ఎంపీ, ఇందనం మరియు సహజవాయువు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ శనివారం దిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. పైపులైన్ ఏర్పాటు పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాకినాడ - శ్రీకాకుళం పైపులైన్ ప్రాజెక్టు పనుల్లో గెయిల్ కు పూర్వ అనుభవం ఉన్న నేపథ్యంలో ప్రాజెక్టు పనుల బాధ్యత గెయిల్ స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన గెయిల మార్కెటింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ ఇందనం మరియు సహజవాయువు రెగ్యులేటరీ బోర్డుతో సంప్రదింపులు జరిపి త్వరలోనే తగు నిర్ణయం వెల్లడిస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతంలో దళితులకు జీవించే హక్కు ఉంది: రాష్ట్ర నాయకులు తగరం రాంబాబు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో దళితులు జీవించి హక్కు ఉందనిదళిత సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి తగరం రాంబాబు అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో 1/59 .1/70 చట్టానికి ముందు నుంచే నివాసం ఉంటున్న దళితులకి పక్క స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవించే హక్కు ఉంది ఈ చట్టాలు అమలు లోకి వచ్చిన తరవాత వలసలను నిరోధించ మంది గిరిజనులకు గిరిజనేతర్లకి మధ్య భూ భదలాయింపులకు నిషేదం విధించింది తప్ప ఉన్న వారిని వెళ్ళిపొమ్మని ఎక్కడ చెప్పలేదు ఈ చట్టాలకు ముందు తరవాత కొన్ని జీవోలు వచ్చినవి వాటిని తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత దళితులు అభివృద్ధి చెంది పోయారు అని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కోర్టులకు వెళ్లి రద్దు చేపించారు ఆ తరువాత జీవో నెంబర్ 3 తీసుకొచ్చి భారత దేశంలో ఐదవ షెడ్యూల్డు ఏరియాలో గాని ఈశాన్య కొండ ప్రాంతాల అయిన ఆరవ షెడ్యూల్డు ఏరియా లో గాని 100 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదు కేవలం ఇది అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓటు బ్యాంక్ రాజకీయం కోసం చేసిన కుట్రే ముమ్మాటికీ అనేది స్పష్టంగా అర్థం అవుతుంది ఈ విధంగా 20 యేండ్ల దళిత గిరిజ నేతర నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలకు గండికొట్టి తీరని అన్యాయం చేశారు గతంలో ప్రతి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ల ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న దళితులకు 5 శాతం ఉన్న ఆ రిజర్వేషన్లు రద్దు చేశారు ఈ విధంగా ఈ ప్రాంతంలో ఉన్న దళితులను అభివృద్ధికి సామాజిక న్యాయా నికి దూరం చేసి దళితుల ఉనికి ప్రశ్నార్థకం అయ్యేటట్లు చేసారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో షెడ్యూల్ కులాల్లో ఉన్న ఒక మా సోదర వర్గం అయిన (మాలలను) వాల్మికీలు ఎస్టి లు గా గుర్తించారు. అదే ఏలూరు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాలలను షెడ్యూల్ కులాలుగా ఎస్సీలుగా పరిగణించ బడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశ్చిమ ఏజెన్సీ నుండి శ్రీకాకుళం ఏజెన్సీ వరకు మాదిగలను షెడ్యూల్ కులాలుగా మాత్రమే. చూస్తున్నారు అంటే ఇది పూర్తిగా ఏజెన్సీ దళితులను పూర్తిగా అణచి వేసే కుట్ర కు ఆనాడే అంకురార్పణ చేశారు షెడ్యూల్డు ప్రాంతాల్లో రాజకీయంగా అణచి వేశారు చట్టాన్ని సాకుగా చూపించి .ఇన్ని రకాలుగా అణచి వేతకు గురవుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యంగా ఫలాలు అందనీయకుండ అడ్డుకున్న అప్పటి తెలుగు దేశం .భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏజెన్సీ ప్రాంతంలో నివసించే దళితులకు మాత్రం ఈ నాటికీ స్వాతంత్రం రాలేదు అంటే మనం ఎంత దౌర్ భాగ్యమైన పరిస్థితుల్లో ఉన్నామో నా దళిత ప్రజలారా ఆలోచన చేయాలి మన బిడ్డల బవితకై రాజ్యంగా ఫలాలు .రిజర్వేషన్లు హక్కులు అనుభవించాలి ఆ దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న దళితులు దళిత మేదవులు విద్యార్థులు నడుం బిగించాల్సిన సందర్భం ఆసన్న మైంది మరల తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సుప్రీం కోర్టు కొట్టివేసిన జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించే కార్య క్రమం చేయబోతోంది దీన్ని మనం తీవ్రంగా ఖండించే విధంగా ఉద్యమానికి సిద్ధం గా ఉండాలి అన్ని ఏజెన్సీ జిల్లాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ఉన్న దళిత నాయకత్వాలతో మాటలాడటం జరిగింది త్వరలోనే ఏజెన్సీ లో ఉన్న మాల మాదిగ రెల్లి ఇతర కుల వృత్తులు చేసుకునే వారిని గిరిజనులుగా గుర్తించే విధంగా పోరాటం చేయటానికి సిద్దం చేయబోతున్నం త్వరలోనే ఉద్యమ కార్య చరణ తెలియజేస్తాం ఇక పోరాటం ద్వారానే హక్కులు సాదించుకొనేది అని ఆయన అన్నారు.

# పెద వాగుప్రాజెక్టు బాధితులను ఆదుకోరా?..

ప్రజాభూమి, వేలేరుపాడు.



ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోదా?? అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా వేలేరుపాడు మండల కమిటీ ప్రశ్నించింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సమావేశం సూరి చందర్రావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పార్టీ డివిజన్ కార్యదర్శిఎస్.కె గౌస్ మాట్లాడుతూ పెదవాగు ప్రాజెక్టు ఆనకట్ట తెగిపోవటం వల్ల పంట భూములు అనేకం ఇసుక మేటలు వేసి, రైతాంగం చాలా నష్టపోయారని, అనేక పశువులు చనిపోయాయని, అనేక ఇండ్లు నేలమట్టమై కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతవరకు వరద బాధితులకుప్రభుత్వం ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని., వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కొట్టుకుపోయిన వారికి ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇవ్వాలని, ఒక్కొక్క పశువుకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని. ఇసుకమేట వేసిన భూములకు ఎకరానికి రూ.50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులందరికీ వడ్డీ లేని ప్రభుత్వ రుణాలు ఇవ్వాలని , అలాగే వరద బారిన పడుతున్న గ్రామాలకు కరకట్టలు నిర్మించి, శాశ్వతంగా వరదరాకుండా పటిష్టమైన చర్యలను చేపట్టి ప్రజలను వరద బాధల నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు గడ్డల ముత్యాలరావు. కెరటం వీరస్వామి. పార్టీ మండల నాయకులు కారం బాబురావు మడకం నాగేశ్వరావు మడివి కనక సీతారాముడు. తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వర్మ "



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో ఈరోజు శనివారం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, జనసేన పార్టీ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్ , పిఠాపురం మండలం చిత్రాడ, నవకంద్రవాడ గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. గోకివాడ, జములపల్లి, నరసింగపురం, కోలంక, మాధాపురం గ్రామాలలో కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ ఆగస్టు 23న నిర్వహించిన గ్రామసభల్లో తీసుకున్న తీర్మానాలను అనుగుణంగా, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 20 వరకు "పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రజలను, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను మరియు పరిపాలనా యంత్రాంగాన్ని గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే విధంగా ఉద్దేశించబడింది అని అన్నారు. మన ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం శాసనసభ్యులుగా ఉండడం, వారే పంచాయితీ శాఖమాత్యులుగా ఉండడం మనంతా గర్వించవలసిన విషయమని తెలిపారు. ఈ రోజు ఒక్క రోజు కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులకు కొబ్బరికాయ లు కొట్టి పనులను ప్రారంభించారు. రోడ్లు శ్రీకారం చుట్టిన గ్రామాలలో మరియు పిఠాపురం నియోజకవర్గంలో గత %జూ% పాలకులు మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు . మాజీ ఎంపీ వంగా గీత కూడా తెట్టేడు మట్టి వేసిన దాఖలాలు కనపడలేదని. మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. చిత్రాడ గ్రామంలో 74 సి.సి.రోడ్లు, జరిగిందని అన్నారు.2014-19 సమయంలో సరిగా నిదులుతో గౌరవ చంద్రబాబునాయుడు గ్రామాలలో రోడ్లు అభివృద్ధి చేస్తే, దేశం మొత్తం ఆంధ్ర రాష్ట్రం వైపు చూసి ఈ విధానాని ఆచరించారని తెలిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన 2019-24 లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి గాలికి వదిలేసారు. వర్మ అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తూ ప్రభుత్వ వచ్చి తక్కువ రోజుల్లోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది అని అన్నారు. దసలు వారిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం జరుగుతుందని, గ్రామాల్లో కూటమి సభ్యులు అందరూ కలిసికట్టుగా బలంగా ఉంటే .YCP అనేది ఎక్కడ కనిపించదని. రూపురేఖలు లేకుండా పోతుందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో సకుమళ్ళ గంగాధర్ అడ్డగార్ల శివ, కేశవరపు కృష్ణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌరంపేటలో ప్రారంభమైన రీ సర్వే గ్రామసభ




ప్రజాభూమి శంఖవరం :

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో నెలకొన్న రీ సర్వే భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసినగ్రామసభ గౌరంపేటలో శనివారం ప్రారంభించారు. శంఖవరం మండలం తహశీల్దార్ ఎస్ పోతురాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో 65మంది అర్జీదారులు తమ భూ సమస్యలపై ధరఖాస్తు చేసుకున్నారు. అర్జీదారుల నుండి వారి ఆధార్, భూ పాసు పుస్తకాల నకళ్ళను తీసుకుని, అర్జీదారులకు గుర్తింపు రశీదులను అందించారు. ఈ సంధర్భంగా తహశీల్దార్ పోతురాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే అనంతరం నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికై ఏర్పాటు చేసిన గ్రామసభలను ప్రతీ రైతు సద్వినియోగం చేసుకుని, తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గ్రామసభలో టిడిపి నేతలు పాకల ప్రసాద్, ప్రగడ మహేష్, గుండ్రాజు సత్తిబాబు, తోట అప్పారావు, ఆర్ఐ రేవతి, రెవెన్యూ సిబ్బంది సూర్య, విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం



ప్రజా భూమి జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో ఉలిసి ఐరాజు, గంధం ప్రభాకర్ , ఎలుగుబంటి శివ ,కాకిలేటి బాబ్జి, మొగిలి గంగాధర్,నవీన్,నాగు ,జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు



ప్రజాభూమి



## రైతు సమస్యల పరిష్కారానికి అగ్రతాంబూలం

### తెలుగు దేశం సీనియర్ నేత యనమల రాజేష్

ప్రజాభూమి తుని



భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రాజేష్ అన్నారు.తొండంగి మండల తహశీల్దార్ ముఖర్జీ ఆధ్వర్యంలో గ్రామసభలు ప్రారంభమై య్యాయి. ఆనూరులో నిర్వహించిన గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల రాజేష్ రైతుల వినతులను స్వీకరించారు.రెవిన్యూఅధికారులు త్వరితగతిన రైతు సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు,మాజీ జడ్పీటీసీ చొక్కా కాశీ, కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా కుంకుమ పూజలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా వారి పుణ్య తిధి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సామూహిక కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పి. ఉదయ భాస్కర్ మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 20 వరకు సాయిబాబా పుణ్య తిధి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నారాయణ శర్మ మాట్లాడుతూ నంబరు 21న కార్తీకమాస పర్వదినం సందర్భంగా బాబా వారి సన్నిధిలో మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కుంకుమ పూజలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు'కోరమాండల్' చేయూత

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ క్లబ్బు అధ్యక్షురాలయిన వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని అన్నారు. తోటి వారికి సహాయ పడటం ద్వారా సేవాభావాన్ని అలవర్చుకొని అర్ధవంతమైన జీవితాన్ని గడపడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ .కృష్ణమోహన్ మాట్లాడుతూ ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే సమాజ సేవ చేస్తున్న కోరమండల్ మహిళా సంక్షేమ సంఘ సభ్యులు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఆలీ అవర్, అడబాల రత్న ప్రసాద్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## సత్యదీక్ష ధరించాలని ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజా భూమి ప్రత్తిపాడు




ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కృపా కటాక్షాలు పొందేందుకు జీవితంలో ఒక్కసారైనా సత్యదీక్ష ధరించాలని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు తెలిపారు. సత్యదీక్ష జీవితంలో ఒక్కసారైనా ధరించాలని గ్రామ గ్రామాన భక్తులకి విస్తృత ప్రచారం చేస్తున్నారు.సత్యదీక్ష ధరించడం వల్ల బ్రహ్మ,విష్ణు మహేశ్వరుల పూజ చేసిన ఫలితం దక్కుతుందని, ఈనెల 27 నుండి సత్యదీక్షలు ప్రారంభమవు తున్నాయని కృష్ణబాబు తెలిపారు.పవిత్రమైన కార్తీకమాసంలో స్వామి వారి గిరిప్రదక్షిణ,తెప్పోత్సవం చూసే భాగ్యం కలుగుతుందని కృష్ణబాబు భక్తులకు తెలియజేశారు.

## అన్న క్షేత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి, రావులపాలెం



రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో హరే కృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన అన్న క్షేత్ర శాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్న క్యాంటీన్ లకు ఇక్కడ నుండే ఆహారం సరఫరా చేస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్న క్షేత్రాన్ని సత్యానందరావు పరిశీలించి యాజమాన్యాన్ని, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభి రామయ్య,కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి,యల్లమెల్లి జగన్మోహన్,కాస సాగర్,అల్లూరి కృష్ణారాజు, బండారు శ్రీను,కూచినపల్లి దొరబాబు, యర్రంశెట్టి బుజ్జి, మిరియాలు రాము, వీరిగట్ల త్రిమూర్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాఠం శెట్టి బాబ్జిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాఠం శెట్టి బాబ్జి కిడ్నీ ఇన్ఫెక్షన్ తో హైదరాబాదు ఐను హాస్పటల్లో చికిత్స చేయించుకుని బూరుగుపూడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్నారు. బాబ్జిని శనివారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుంచె తాతాజీ, మండపాక అప్పన్న దొర, బోదిరెడ్ల సుబ్బారావు, పెనగంటి బాబ్జి, మురా సత్తిబాబు, మంచెం బాబ్జి, పాఠంశెట్టి బుజ్జి, కొప్పన పెద్దకాపు, జోకా విజయ్, రామిశెట్టి రాజు, బత్తుల దుర్గాప్రసాద్, సోమ పుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### మర్రివీడు జే.అన్నవరం తూర్పు లక్ష్మీపురం గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులకు

## ఎన్డీఏ నాయకులతో శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు లో భాగంగా ఏలేశ్వరం మండలం మర్రివీడు, జె.అన్నవరం, తూర్పులక్ష్మీపురం గ్రామాలలో జనసేనా నియోజకవర్గ ఇంచార్జి వరుపుల తమ్మయ్యబాబు తో కలిసి అభివృద్ధి పనులకు (సి సి రోడ్ నిర్మాణం) కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్య ప్రభశనివారం శ్రీ కారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించలేదని, గ్రామాలన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయనివిమర్శించారు . కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే అభివృద్ధి, సంక్షేమాలను పరుగులు పెట్టిస్తోందని వివరించారు గత ప్రభుత్వ పాలనలో నిర్వీర్యమైన పంచాయితీ వ్యవస్థ నేడు "పల్లె పండుగ"లతో



కళకళలాడు తున్నాయని సంతో షాన్ని వ్యక్తం చేసారు . పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలకు వచ్చిన తనకు ఘన స్వాగతం పలికిన ఆయా గ్రామాల ప్రజలకు ధ.ˇ న్య వా దా ల ు తెలుపుకుంటున్నానని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమాల లో ఎమ్మెల్యే సత్య ప్రభ తో పాటు ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), మాజీ జెడ్పీటీసీ జ్యోతుల పెదబాబు,



వత్సవాయి సూర్యనారాయణ రాజు (మీసాల రాజు), ఏలేశ్వరం టిడిపి మండలాధ్యక్షులు సూతి బూరయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి, అలమండ చలమయ్య తదితర ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఐడిఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక భానుగుడి వద్ద ఉన్న సన్ రైజ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన అవగాహన మరియు ఉచిత వైద్య శిబిరం లో ఎముకుల వైద్య నిపుణులు డా బొండ సూర్యారావు డా అడ్డాల సత్యనారాయణ వైద్య సేవలందించారు. రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా అడ్డాల మాట్లాడుతూ"ప్రపంచ పీడియాట్రిక్ బోన్ అండ్ జాయింట్ డే అనేది పిల్లలలో కండరాల పరిస్థితుల ప్రభావం గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 19వ తేదీన జరుపుకునే ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం అని అన్నారు.పిల్లల కు క్యాల్షియమ్ కలిగి ఉన్న ఆహారం ఇవ్వడం వలన ఎముకలు దృఢంగా ఉంటాయని అన్నారు. డా. బొండ సూర్య రావు మాట్లాడుతూ"ప్రపంచ పీడియాట్రిక్ బోన్ మరియు జాయింట్ డే యొక్క ప్రాముఖ్యతమస్క్యులోస్కెలెటల్ డిజార్డర్స్ అనేది కీళ్ళు,నరాలు, కండరాలు మరియు ఎముకలను ప్రభావితం చేసే వ్యాధి అని,మస్క్యులోస్కెలెటల్ డిజార్డర్ సాధారణంగా ఇన్ఫెక్షన్, గాయం వల్ల సంభవిస్తుంది లేదా ఇది వారసత్వంగా కూడా వస్తుంది మరియు పిల్లల పెరుగుతున్న కొద్దీ అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.పిల్లలు మరియు యుక్తవయస్కులలో మస్క్యులోస్కెలెటల్ సమస్యలు సర్వసాధారణం అవుతున్నాయి అని,మనం సాధారణంగా చూసే వ్యాధులురుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ ఎ )ఎముక పగుళ్లుటెండినిటిస్కండరాల బలహీనత బోలు ఎముకల వ్యాధి అని తెలిపారు.ఈ పరిస్థితుల్లో చాలా వరకు బాల్యంలో ఊబకాయం ప్రధాన కారకంగా ఉందని ఊబకాయం ఉన్న పిల్లలు నిర్దిష్ట రకాల ఆర్థరైటిస్ కు లోనయ్యే అవకాశం ఉందని అన్నారు.పిజ్జా బర్గర్ ఫాస్ట్ ఫుడ్స్ కు పిల్లలు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా నాగేంద్ర డా చైతన్య డా సిరాజ్ ప్రజలు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో అభివృద్ధికి పెద్దపీట

### ఆత్రేయపురం శంకుస్థాపనల కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజాభూమి ఆత్రేయపురం



పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంతో అభివృద్ధికి పెద్ద వేసినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.ఆత్రేయపురం మండలంలోని మెర్లపాలెం గ్రామం సచివాలయం వద్ద 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన చేశారు.లొల్ల గ్రామం మెయిన్ రోడ్ సిండికేట్ బ్యాంకు వద్ద 14.20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు,డ్రైన్ నకు శంకుస్థాపన చేయడం జరిగింది.పేరవరం గ్రామం సచివాలయం వద్ద 26 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.బొబ్బర్లంక గ్రామం %ూ జ% ఏరియా నందు 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ శంకుస్థాపన చేశారు. నార్కెడిమిల్లి గ్రామంలో పాత పంచాయతి వద్ద 22 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన మరియు అంకంపాలెం గ్రామం రజకపేట మరియు పాటిచెరువు వద్ద 26 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు,డ్రైన్ నకు సత్యానందరావు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజ (గబ్బర్ సింగ్ ), ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం, సర్పంచ్ లు, ఎమ్.పి.టి.లు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్వరాలపై అవగాహన సదస్సు

### జిల్లా మలేరియా అధికారి డాక్టర్ పి రవికుమార్.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం మార్కండేయ పురం గ్రామంలో జ్వరాలపై అవగాహన సదస్సును జిల్లా మలేరియా అధికారి డాక్టర్ పి రవికుమార్, జై అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినట్లయితే అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చు అన్నారు. ఎక్కువగా నీటి నిల్వలు ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకో వాలని ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్య సేవ లను అందించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామంలో దోమల నిర్మూలనకు ఇంటి గదులు పైరత్రం అనే మందును పిచికారి చేయించారు. పంచాయతీ సిబ్బంది గ్రామంలో సమస్యత్మక ప్రాంతాల్లో శాని టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిహెచ్ జి ఆనంద్, హెచ్ వి కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్ ఇ జగదీష్, పంచాయతీ కార్యదర్శి ఆర్ వీర్రాజు, ఏఎన్ఎం టే బేబీ శకుంతల, ఎమ్ ఎల్ హెచ్ పి జి గౌతమి, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం


ప్రజాభూమి జగ్గంపేట



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరియి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో ఎల్లపు దొరబాబు, ఉలిసి ఐరాజు, గంధం ప్రభాకర్ , ఎలుగుబంటి శివ ,కాకిలేటి బాబ్జి, మొగిలి గంగాధర్,నవీన్,నాగు ,జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీకి బీసీ నేత పంపన రాజీనామా....

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాకినాడ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పంపన రామకృష్ణ రాజీనామా చేశారు. శనివారం ఓ సంఘ భవనంలో తన రాజీ నామాను రామకృష్ణ ప్రకటిం చారు. ఈ రాజీ నామాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పంపారు. గత 25 ఏళ్లుగా తను రాజకీ యాల్లో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగ అధ్యక్షుడుగా బాధ్య తలను నిర్వహించా రన్నారు.అనంతరం వైసీపీ ఏర్పడిన దగ్గర్నుంచి క్రియాశీలంగా పనిచేసానని కొన్ని అనివార్య కారణాలవల్ల పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు పంపన చెప్పారు. కాకినాడ రూరల్ వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రవర్తన వల్లే రాజీనామా చేస్తున్నానన్నారు. రాష్ట్రస్థాయిలో తనకు ఒక పదవి వస్తుంటే దాన్ని కన్నబాబు అడ్డుకున్నారన్నారు. గ్రామస్థాయిలో ఉన్న కార్యకర్తకు ఇచ్చిన గౌరవం తనకు కన్నబాబు ఇవ్వకపోవడం వల్ల మనస్థాపంకు గురై రాజీనామా చేస్తున్నట్లు పంపన రామకృష్ణ తెలిపారు.

## శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి దంపతులు

పెద్దాపురం ( శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ) అవినీతి పై నిఘా



ప్రజా భూమి, పెద్దాపురం

పెద్దాపురం గ్రామ దేవత అయిన శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ మరిడమ్మ అమ్మవారిని హైకోర్టు జడ్జి డా? బి వి ఎల్ రాధాకృష్ణ కృపాసాగర్, గుంటూరు జిల్లా రెండవ అదనపు జిల్లా జడ్జి బి వి ఎల్ సత్యవతి వారు దంపతులిద్దరూ శుక్రవారం సాయంత్రం శ్రీ అమ్మవారిని దర్శించుకు న్నారు. వీరికి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేద పండితులు వేదమంత్ర ఉచ్చరణతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించ్చినారు. అనంతరం న్యాయమూర్తులకు వేద పండితులు, వేద ఆశీర్వచనాలు చేసినారు. ఆలయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి న్యాయ మూర్తులను సత్కరించి, శ్రీ మరిడమ్మ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేసి అమ్మవారి కృపకు పాత్రులు చేసినారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి వారి వెంట పెద్దాపురం ఫాస్ట్ ట్రాక్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి చంద్రమౌళేశ్వరి, పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి దీప దైవ కృప,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బి. బుల్లెమ్మ,, పెద్దాపురం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేగుల సుబ్రమణ్యం , పలువురు ,న్యాయవాదులు దేవస్థాన సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

### కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి:బొక్కా ప్రసాద్

ప్రజా భూమి, కొత్తపేట

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, నవయుగ వైతాళికుడు స్వర్గీయ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీని ఘనంగా జరుపుకోవడం అందరికీ తెలిసిందే, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి మరువు లేనిది.నేటి సమాజం మహాత్మ జ్యోతిరావు పూలేని కేవలం కొన్ని కులాలకు మాత్రమే అంకితం చేస్తున్నారు. స్వేచ్ఛా,సమానత్వం, ఐక్యమత్యం తో కూడిన సమ సమాజం కోసం కలలు కన్న మహనీయుడి గూర్చి , భావితరాలకు ఆయన ఇచ్చిన స్ఫూర్తిని గూర్చి రేపటి తరానికి తెలియజేయవలిసిన అవసరం ఎంతైనా ఉంది. .కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాలుకు మాత్రమే పూలే పేరును ప్రకటించడం కాకుండా పూలే జయంతి ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వానికి ఆయన పై ఉన్న అభిమానాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్లో సత్తా చాటిన రామచంద్రపురం విద్యార్థులు!

**ఫోక్ డాన్స్, గ్రూపు ఫోక్ సాంగ్స్, సోలో ఫోక్ సాంగ్స్ కి ప్రథమ స్థానం. మరో సోలో ఫోక్ సాంగ్స్ కి తృతీయ స్థానం.**





**ప్రజాభూమి, రామచంద్రపురం**

కాకినాడ సెట్ రాజ్ ఆద్వర్యంలో అమలాపురంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్ – 2024 లో రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి తమ ప్రతిభతో సత్తా చాటుకున్నారు. ఈపోటీలలో కోనసీమ జిల్లా వ్యాప్తంగా సుమారు 821 మంది ప్రభుత్వ, ప్రైవేట్ కాళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ఔరా అనిపించుకున్నారు.దీంతో వరుసుగా లైవ్ ఇన్స్ట్రుమెంట్స్ తో ప్రదర్శించిన గ్రూప్ ఫోక్ డాన్స్ కు ప్రథమ స్థానం, గ్రూప్ ఫోక్ సాంగ్ కి ప్రథమ స్థానం, సోలో ఫోక్ సాంగ్ కి ప్రథమ స్థానం, అదేవిధంగా సోలో ఫోక్ సాంగ్ లో తృతీయ స్థానాలలో నిలిచి బహుమతులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ వై పద్మజలు విజేతలైన తమ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించి మొదటి ప్రయత్నంలోనే విద్యార్థులను తమ ప్రతిభను కనబరిచి ప్రదమస్థానంలో విజేతలుగా నిలిచేటట్లు చేసిన, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎన్. సుజాతని ఈసంధర్భంగా అభినందించారు. ఈసందర్భంగా సుజాత మాట్లాడుతూ కోనసీమ జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో తమ రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదమస్థానంలో విజేతలుగా నిలవడం గర్వకారణంగా ఉందన్నారు.ఇదే విధముగా విద్యార్థులను ప్రోత్సహిస్తే తప్పకుండా రాష్ట్ర స్థాయిలో కూడా విజేతలుగా నిలిచి కళాశాలకు మంచి పేరు తీసుకొస్తారని ఆమె ఈసంధర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏజీపీగా పద్మ కమల కుమారి !



**ప్రజాభూమి, రామచంద్రపురం.**

ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సీనియర్ అద్వకేట్ లకాని పద్మ కమల కుమారి నియమితు లయ్యారు . ఈ మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజి స్ట్రేట్ మహేష్ కుమార్ నుండి ఈ మేరకు నియామక ఉత్తర్వులు ఆమె అందుకున్నారు .ఈమె గత 2012లో ఏజీపీగా సేవలందించారు . అలాగే బార్ ఆ సోసియేషన్ నెంబర్ గా కాంగ్రెస్ పార్టీ నాయకురాలుగా టెలికం అడ్వైజరీ మెంబర్ గాను రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిలర్ గాను కృత్తివేంటి పేర్రాజు పంతులు కళాశాల ట్రస్ట్ మెంబర్గా వివిధ హెూదాల్లో సేవలం దించారు. అన్నా క్యాంటీన్ నిర్వహణ నిమిత్తం పదివేల రూపాయలు విరాళాన్ని అందించారు. ఏజీపీగా నియమిలైన పద్మ కమల కుమారి మాట్లాడుతూ తాను ఈవిధమైన సేవలు అందించే దుకు సహకరించి నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర కార్మిక వైద్య బీమా సేవల శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ కు ఈసందర్భంగా తన ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ సందర్భంగా ఏజీపీగా ఉత్తర్వులు అందుకున్న సీనియర్ అద్వకేట్ పద్మ కమల కుమా రుని పలువురు రాజకీయ నేతలు,అనధికార అధికార ప్రముఖులు అభినందించారు.

## హసన్ బాదలో మంత్రి తండ్రి సత్యం అబివృద్ధి పనులకు భూమిపూజ!

**ఘనంగా స్వాగతం పలికిన సర్పంచ్ ,గ్రామ ప్రజలు.**

**సర్పంచ్ సతీష్ రావు చేతులమీదుగా మంత్రి తండ్రి సత్యంకి ఘన సత్కారం.**





**ప్రజాభూమి, రామచంద్రపురం.**

రాష్ట్ర ప్రభుత్వం, పంచాయితీ రాజ్ శాఖ ప్రతిష్టా త్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న పల్లె పండుగ వారో త్సవాలలో భాగంగా హసన్ బాద గ్రామంలో ఉపాధి హామీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తండ్రి వాసంశెట్టి స తండ్రి సత్యం భూమిపూజ చేశారు. ముందుగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సత్యం ని కర్పూర మాలతో సత్కరించి, మేల తాళాలు,పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ఉపాధి హామీ నిధులతో సుమారు 3లక్షల విలువైన సిమెంటు రోడ్ పనులకు వాసంశెట్టి సత్యం , జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరబద్రరావు భూమి పూజ చేశారు.అనంతరం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మంత్రి తండ్రి సత్యం ని ఘనంగా సత్కరించి సీతారాముల ప్రతిమను బహుకరించి వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు,హసన్ బాద ఎంపిటిసి యర్ణం దేవి,రామచంద్రపురం ఎంపిడిఓ కె.పద్మజ్యోతి,రామచంద్రపురం పంచాయితీ రాజ్ ఏ ఈ ఏసురత్నం లను సర్పంచ్ ఈసంధర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజా ప్రతినిధులు, ఉప సర్పంచ్ నీలం భవాని,వార్డ్ సభ్యులు,సచివాలయం సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన పదిహేనవ రోజు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**

ఉపాధ్యాయ అర్హత పరీక్షలలో భాగంగా పదిహేనవ రోజు అనగా 19/10/2024 తేదీన ఉదయం, మధ్యాహ్నం పేపర్–2ఏ సాంఘిక శాస్త్ర విభాగంలో అభ్యర్థులకు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలలో మొత్తం 23219 మందికి గాను 20350 మంది అభ్యర్థులు అనగా 87.64 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 68 సెంటర్లలో జరిగిన పేపర్–2ఏ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల అర్హత పరీక్షకు 12867 మందికి గాను 11184 మంది అనగా 86.92 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం 63 సెంటర్లలో జరిగిన పేపర్–2ఏ సాంఘిక శాస్త్ర అభ్యర్థుల ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు 10352 మందికి గాను 9166 మంది అనగా 88.54 శాతం మంది హాజరయ్యారు. పదిహేనవ రోజు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి ఏపీ టెట్ కన్వీనర్ శ్రీ ఎం.వి. కృష్ణారెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు

**గ్రామాల అభివృద్ధితో దేశాభివృద్ధి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం**

**కిర్లంపూడి మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..**





**ప్రజా భూమి జగ్గంపేట**

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని అందుకే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం జగపతినగరం, చిల్లంగి, కిర్లంపూడి, భూపాలపట్నం, గోనేడ గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అతిధిగా పాల్గొనారు. ముందుగా చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.జగపతినగరం గ్రామం లో కోటి రూపాయలతో చిల్లంగి లక్షల50 రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. కిర్లంపూడి గ్రామంలో 1కోటి రూపాయలతో భూపాలపట్నం20 లక్షలు నిర్మిస్తున్న రోడ్లు డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. గోనేడ గ్రామం 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ శనివారం, కిర్లంపూడి మండలం లో పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా సాగిందని తెలిపారు.గత జగన్ ప్రభుత్వ పాలన వైఫల్యాలతో గ్రామాలు అభివృద్ధి లేక విలవిలలాడాయని నేడు పండుగలా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గ్రామాల్లో ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, సర్పంచి గుడాల శ్రీలత రాంబాబు, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, వీరం రెడ్డి కాశి బాబు, అల్లు విజయకుమార్, నీలం శ్రీనివాస్, గండే చెల్లారావు, ఎంపీటీసీ ఆళ్ల శ్రీలక్ష్మి నానాజీ, కాకిలేటి రాయుడు, పాఠం శెట్టి మురళీకృష్ణ, ఆళ్ల బాబులు, ఆల శ్రీమన్నారాయణ, జ్యోతుల రాంబాబు, గోడే బాల, గంధం ఈశ్వరరావు, కంత శ్రీను, సూరిశెట్టి వెంకట శివ, ఇంటి చెల్లారావు, పంచాయతీ రాజ్ డి ఈ ఉమ శంకర్, జేఈ నారాయణమూర్తి, ఎంపీడీవో హరికృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



**ప్రజా భూమి కాకినాడ,**

జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నిర్ణయించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. శనివారం కలెక్టరేట్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో గోదావరి, ఏలేరు, పంప, సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు కింద ఇప్పటికే నీటి సంఘాలు ఉన్నాయని, దీనికి సంబంధించి ప్రాదేశిక నియోజకవర్గం వారీగా అడంగల్ అనుసరించి రైతులు వివరాల జాబితా సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా తూర్పు ఆయకట్టు కింద నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాదేశిక నియోజకవర్గం పరిధి నిర్ణయించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు మండల స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, ఇరిగేషన్ ఎస్ఈ జీ. శ్రీనివాసరావు, ఈఈ శేషగిరిరావు, కాకినాడ, పెద్దాపురం డీఈ ఎం.రవి, కాకినాడ, ఆర్ పోచారావు, పుష్కర కెనాల్ ఈఈ రాజేశ్వరరావు, శ్రీనివాసు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ వాటికాస్ కాంపోనెంట్ సద్వినియోగం చేసుకోవాలి

**- మొక్కలు పెంపకం కోసం ప్రతి అంగన్వాడీ కేంద్రానికి రూ.10 వేలు మంజూరు**

**- కలెక్టర్ పి ప్రశాంతి**



**ప్రజా భూమి** రాజమహేంద్రవరం,

పోషన్ వాటికాస్ కాంపోనెంట్ కింద ప్రతి అంగన్వాడీ కేంద్రానికి రూ.10,000/– నిధులను విడుదల చెయ్యడం జరుగుతోందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. శనివారం నగరంలోని సిగిడిల పేట, బాలజీపేట లలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ , పోషన్ వాటికాస్ కాంపోనెంట్ను ప్రతి అంగన్వాడీ కేంద్రంలోని సెక్టార్ సూపర్వైజర్ పర్యవేక్షణలో కార్యకలాపాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా 8 రకాల ఆకుకూరలు, అశ్రు రకాల కూరగాయలు అంగన్వాడీ కేంద్రాల్లో పెంచాల్సి ఉంటుందన్నారు. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి కేంద్రానికి రూ. పది వేలు చొప్పున నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.

వాటిని అంగన్వాడీ వర్కర్ ఏర్పాటు చేసి పరిరక్షణా బాధ్యతలు నిర్వహించాలాన్నారు. ఇందు నిమిత్తం అంగన్వాడీ వర్కర్స్ బ్యాంకు ఖాతాకు నిధులను జమ చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో లేదా అంగన్వాడీ కేంద్రానికి సమీపంలో ఉన్న స్థలం లభ్యతను బట్టి పోషణ వాటిక/కిచెన్ గార్డెన్ను ఏర్పాటు చేయాలన్నారు. ఆవరణలో లేదా అంగన్వాడీ కేంద్రాలకు సమీపంలో స్థలం లేని కేంద్రాల్లో కూరగాయలు, పచ్చి కూరగాయలు తదితరాలను పండించడానికి కంటైనర్ గార్డెనింగ్ లేదా కుండ తోటపని ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ సూచించారు. కంటైనర్ గార్డెనింగ్ విధానంలో భూమికి బదులుగా కంటైనర్/కుండీలలో మొక్కలను పెంచడం ఒక భాగం అని తెలియ చేశారు. యూనిట్ ఖర్చు 10 వేల రూపాయలతో పచ్చని ఆకు కూరలు (8 రకాలు), ఔషధ మొక్కలు/ పండ్ల చెట్లు (5 లేదా 6 చెట్లు) పెంచాల్సి ఉంటుందనీ కలెక్టర్ తెలిపారు. ఆకు కూరలు విభాగంలో పాలకూర, మెంతి, అమరంథస్, తోటకూర , గుంటకలగారాకు , పునర్నవ (బోయర్హవియా) , డయోస్కోరియా వంటి ఆకు కూరలు, ఔషధ మొక్కలు/ పండ్ల చెట్లు విభాగంలో మోరింగా (సహజన్), పపిట (బొప్పాయిఊ , కరిపట్టనిమ్మకాయ , ఉసిరి , పూనిక (అనార్) మొదలైన వాటిని పెంచాల్సి ఉంటుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో సిగిడిల పేట 1 కేంద్రానికి 18 మందికి గానూ 14 మంది , సిగిడిల పేట 2 కేంద్రానికి 18 మందికి గానూ 11 మంది , బాలాజీపేట 1 కేంద్రానికి 18 మందికి గానూ 13 మంది , బాలాజీ పేట 2 బాలజీపేట కేంద్రానికి 9 మందికి గానూ 9 మంది హాజరు కావడం గుర్తించారు. తక్కువ హాజరు శాతం ఉన్న కేంద్రాలలో 100 శాతం హాజరు కావాల్సి ఉంటుందన్నారు. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత అనీమియా వంటి వాటికీ పరిష్కార మార్గం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పోషన్ వాటికాస్ కాంపోనెంట్ను ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులు కలెక్టర్ కు పుష్పగుచ్చం అందచేశారు.కలెక్టర్ వెంట ఐసిడిఎస్పిడి కే. విజయకుమారి , సిబ్బంది ఉన్నారు

## గొప్పిరేవు వద్ద డంక్ అండ్ డ్రైవ్ !

**పలువురు పై కేసులు నమోదు.**



**ప్రజాభూమి, రామచంద్రపురం.**

గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో యానాం– ద్రాక్షారామం ప్రదానం రహదారిపై గల గొప్పిరేవు బ్రిడ్జి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు . ఈమేరకు శనివారం కాజులూరు మండలం ఉప్పుమిల్లి పంచాయతీ పరిదిలో గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తన సిబ్బందితో రహదారిలో వాహనదారులను ఆపి మద్యం తాగి వాహనం నడిపుతునచనారని పరిక్షలజరిపారు దీంతో పలువురు వాహనదారులపై కేసులు నమోదు చెసినట్లు ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు.

## రహదారుల నిర్మాణంతో పల్లెలకు మహర్దశ!

**మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం**



**ప్రజాభూమి, రామచంద్రపురం**

గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మాణం తలపెట్టిన సిసి రోడ్లు నిర్మాణంలో మహర్దశపట్టి రూపురేఖలు మార వున్నాయని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినపల్లె పండుగపంచాయతీ వారోత్స వాలలో భాగంగా శనివారం కాజులూరు మండలం శీల,చేదువాడ, మంజేరు, ఒంటితాడి , గ్రామాలలో ఆయన పర్యటించి సిసి రోడ్ల నిర్మాణానికి సత్యం ఆధ్వర్యంలో శంఖు స్థాపనలు నిర్వహించారు.ఈ కార్యక్ర మాలలో కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ, సర్పంచ్లు గుంటూరి అప్పారావు , నెల్లి బ్రాహ్మజీ,కోమలి వెంకటరమణ, గంజా దేవి, గంజా సూరిబాబు, గరగా కొండలరావు, మాదవరపు రాంబాబు, వాసిరెడ్డి వీరబాబు,ముమ్మిడి గోపయ్య, ఎంపీటీసీలు ఆయాగ్రామాల కార్యదర్శులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏది రక్షణ

**వైసీపీ నేత వరుదు కళ్యాణి.**



**ప్రజాభూమి,విశాఖపట్నం.**

ఆడపిల్లల మాన, ప్రాణాల రక్షణలో కూటమి ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరుసగా మహిళలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. రాష్ట్రంలో మహిళలు బ్రతకాలా వద్దా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రతీ జిల్లాల్లో ఆడపిల్లలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా.. ఆడ పిల్లల మాన ప్రాణాలు రక్షించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులను రాజకీయ కక్షలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు.

సీఐ తల్లినే హత్య చేశారంటే... రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్ధం అవుతుందన్నారు. రాష్ట్రంలో రోజుకో దారుణమైన సంఘటన వెలుగుచూడ్డం బాధాకరమన్నారు. వైయస్సార్ జిల్లాలో ఇంటర్మీడియట్ యువతి కిడ్నాప్, హత్యాయత్నం దుర్మార్గమని... ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.

మరోవైపు నిన్న జరిగిన కర్నూలు అశ్విని ఘటనపై పోలీసులు వాస్తవాలు తేల్చాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ ను అరికడతామని చెప్పిన హెూమ్ మంత్రి ఏం చేస్తున్నారని నిలదీశారు.

హిందూపురంలో అత్తా కోడళ్లపై అత్యాచారం చేస్తే కనీసం స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ, హెూమ్ మంత్రి అనిత ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని నిలదీశారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేవని... కానీ ప్రభుత్వం మాత్రం మహిళల రక్షణను పూర్తిగా గాలికొదిలేసిందని ఆమె మండిపడ్డారు.

ప్రజాభూమి


## పేదరికం నిర్మూలించడమే ఆర్డిటి సంస్థ ప్రధాన లక్ష్యం

ప్రజాభూమి,మడకశిర



గ్రామీణాప్రాంతంలో పేదరికం నిర్మూలించడమే ఆర్డిటి సంస్థ ప్రధాన లక్ష్యమని మడకశర ఆర్డిటి సంస్థ రీజినల్ వెరి కూరు మల్లికార్జున పేర్కొన్నారు.శనివారం రొళ్ల జిల్లా పరిషత్ పాఠశాల నందు,ఒంటరి మహిళ్లలతో స్పెయిన్ బృందం వారిచేముఖా ముఖి సమావేశం



నిర్వహించారు. ఇందులోగత 6 సంవత్సరాల నుంచి కుటుంబ పెద్దను కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలను ఆర్డిటి సంస్థ ఆదుకొని వారి అభివృద్ధికి అండగా నిలిచిందన్నారు. మహిళలకు ఉపాది కల్పన సమకూర్చడంతో పాటు వారి పిల్లలను మంచి విద్యను అభ్యసించేలా వారికి అండగా ఉంటూ చేయూతను అందించడమేసంస్థ ప్రధాన లక్ష్యం అన్నారు.అనంతరం స్పెయిన్ నుంచి వచ్చిన ' ల్యోన్సి బృందం అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్డిటి సంస్థకు అండగా ఉంటుందన్నారు. అనంతరం రోళ్లలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంను ఆర్డిటి సిబ్బందితో కలిసి స్పెయిన్ బృందం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం. వారు మాట్లాడుతూ.. భారతీయ సంప్రదాయం ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ సిబ్బంది ఓబులేష్, చలపతి, బ్రహ్మమన్ని, హనుమంత రాయుడు, తదితర వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్యూనిటీ కార్యదర్శులకు ఛార్జ్ మెమో జారీ చేసిన కమిషనర్

ప్రజాభూమి, హిందూపురంటౌన్

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు కనీసం అయా సచివాలయాల పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ విభాగం కార్మికుల హాజరు తీసుకుని ఆ పట్టికను సైతం అప్ లోడ్ చేయకపోవడంపై మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు ఎమ్యూనిటీ కార్యదర్శులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎమ్యూనిటీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ఇటీవల పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు శనివారం పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న ఎమ్యూనిటీ కార్యదర్శులు అందరికీ రెండు రోజుల వేతనాన్ని నిలుపుదల చేయడంతో పాటు చార్జ్ మెమో జారీ చేయాలని సంబంధిత విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపాలక సంఘవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఎమ్యూనిటీ కార్యదర్శుల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం సూచించిన ఉద్యోగ మార్గదర్శకాలు పాటించాలని ఆదేశించారు. అయితే కమిషనర్ ఆదేశాలను పాటించడంలో ఎమ్యూనిటీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఛార్జ్ మెమో జారీ చేశారు. సరైన సమాధానం ఇవ్వని ఎమ్యూనిటీ కార్యదర్శులపై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

## రూ.1.90కోట్లతో సిసి రోడ్ల పనులు ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురంటౌన్

పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా శనివారం రూరల్ మండలం కిరికెర, తూమకుంట గ్రామల్లో రూ.1.90 కోట్లతో సిసి రో డ్డు పనులను ఎంపిడిఓ సరస్వతి ఆయా పంచాయితీ సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి పలు అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా కిరికెర పంచాయితీలో రూ.1.50 కోట్లతో 5 సిసి రోడ్లను, తూమకుంటలో రూ.40లక్షలతో ఒక సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో తూమకుంట సర్పంచ్ రత్నమ్మ, చిన్న వీరప్ప, టిడిపి నాయకులు వేణుగోపాల్, మూ ర్తి, నాగరాజు, ముద్ద కృష్ణ, శీనా, పిఆర్ ఎఈ హనుమే నాయక్, పంచాయితీ కార్యదర్శులు కెంచరాయప్ప, ఇబ్రహీంతో పాటు సచి వాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరులో అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

## 10 నవంబర్ 2024 నుండి 15 నవంబర్ 2024 వరకు డీ ఎస్ ఏ స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీ

ప్రజాభూమి, రాయలసీమ ప్రతినిధి

ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, గుంటూరు, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ టెన్త్ ట్రేడ్స్‌మన్, అగ్నివీర్ ఎయిత్ ట్రేడ్స్‌మన్, 10 నవంబర్ 2024 నుంచి 15 నవంబర్ 2024 వరకు గుంటూరు(ఆంధ్రప్రదేశ్)లోని డీ ఎస్ ఏ స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహించబోతోందనికడప రిక్రూట్‌మెంట్ ర్యాలీ అధికారులు ఒక ప్రకటనలు తెలిపారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ 8వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు. సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జేఓఐఎన్ఐఎన్ డీ ఐ ఏఎన్ ఏ ఆర్ ఎంవై.ఎన్ ఐసి.ఐఎన్ లో అప్‌లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్‌కి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలన్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, ఫెయిర్, పారదర్శకంగా ఉంటుందని, అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలరని క్లెయిమ్ చేసే టౌట్స్, మోసగాళ్ల నుండి జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. హార్డ్ వర్క్, ప్రిపరేషన్ మాత్రమే మెరిట్ ప్రకారం వారి ఎంపికను నిర్ధారిస్తుందని స్పష్టం చేశారు. టౌట్‌లు, ఏజెంట్‌లకు ఎలాంటి పాత్ర ఉండదని, అలాగే అభ్యర్థులు అటువంటి ఏజెంట్లు, ఏజెన్సీల ద్వారా ఆకర్షణకు గురి కావద్దని హెచ్చరించారు.

## గ్రామస్థాయి అభివృద్ధిపై సమీక్ష సమావేశం.. గ్రామ అభివృద్దే... రాష్ట్ర అభివృద్ధి...

## ఎంఎల్ఏ పులివర్తి నాని

ప్రజాభూమి, తిరుపతి



తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో మండల ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీ లతో మండలంలోని పంచాయతీల అభివృద్ధిపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయితీ సెక్రటరీలు బదిలీలు కావడంతో కొత్తగా వచ్చిన వారికి స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గారికి సీ.పీ.డి.ఓ సుశీల దేవి, ఎంపిడిఓ కె.రామచంద్ర, అధికారులు, మండల నాయకులు ఆహ్వానం పలికారు. అధికారులు పలు సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు. తుమ్మలగుంట పంచాయితీలో అనధికారికంగా కేవీఎస్ అకౌంట్ లు పేరుతో అకౌంట్ ను నడుపుతున్నట్లు ఎమ్మెల్యే కు అధికారులు తెలిపారు.ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులను పక్కదారి మళ్లించడంతో గ్రామ అభివృద్ధిలో పూర్తిగా విఫలమయింది. మా పెద్దాయన చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ వీరు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని గ్రామస్థాయిలో అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామాల అభివృద్ధికి పంచాయతీ సెక్రటరీ లతో మాట్లాడి పలు సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి రూరల్ మండలంలో త్రాగునీరు, డ్రైనేజీ, సానిటైజేషన్, డంపింగ్ యార్డు, పింఛన్లు, మఠం భూములపై నివేదికలు ఇవ్వాలని కోరారు. మఠం భూములకు పంచాయతీ సెక్రటరీలు అనుమతులు ఇవ్వరాదని, గతంలో ఉన్న పంచాయతీ సెక్రటరీలు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు కట్టడంతో వర్షం కుర్చినప్పుడు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని వారికి ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మీకు ఎటువంటి సమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని అధికారులు అందరూ సహకరించాలని గ్రామస్తులను కలుపుకొని పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

## స్విమ్స్ లో పారిశుధ్య నిర్వహణ భేష్

### జాతీయ సఫాయిా కర్మచారీ కమిషన్ చైర్మన్ ఎం వెంకటేశన్

ప్రజా భూమి, తిరుపతి



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ ను 19.10. 2024వ తేది శని వారం సాయంత్రం 5 గంటలకు జాతీయ సఫాయిా కర్మచారీ కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేశన్ గారు స్విమ్స్ ను సందర్శించారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ , జాతీయ సఫాయి కర్మచారి. కమిషన్ చైర్మన్ వెంకటేశన్ కి స్వాగతం పలికారు, స్విమ్స్ లో సఫాయిా కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ-1లో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్మన్, స్విమ్స్ అధికారులు. సఫాయిా కార్మికులు, కర్మచారీ సంఘం నాయకులతో సమావేశమై సఫాయిా కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ కార్డులు ఇచ్చారా? జీతాలు సక్రమంగా చెల్లిస్తున్నారా? తదితర విషయాలను కార్మికులను అడిగి విచారించారు. వృత్తి పరంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. తమకు ఇక్కడ ఎలాంటి. ఇబ్బందులు, సమస్యలు లేవని వారు పేర్కొన్నారు. అధికారుల నుండి తమకు ఎలాంటి ఒత్తిళు ,, ఇబ్బందులు లేవని వారు చెప్పారు. స్విమ్స్ కార్మికుల సంక్షేమానికి చేపడుతున్న చర్యల పట్ల కమీషన్ చైర్మన్ వెంకటేషన్ గారు సంతృప్తి వ్యక్తం చేసి, మరిన్ని మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సఫాయిా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించి అని సక్రమంగా అమలు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. స్విమ్స్ ఆస్పత్రి కళాశాల, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ బాగుందని చైర్మన్ మెచ్చుకున్నారు. ఇందులో భాగంగా కార్మికులకు సమస్యలు వున్న యెడల తన కార్యాలయానికి ఈ ఫోన్ నెం: 011-24648924 ద్వారా సంప్రదించాలని సూచించారు. అంతకు ముందు రూయా ఆస్పత్రిలో అధికారులు సఫాయిా కార్మికులు, కార్మిక సంఘం నాయకులతో చైర్మన్ వెంకటేశన్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్, ఆర్.ఎం.ఓ. డా౹ఎ కోటిరెడ్డి, టి.టి.డి. శ్రీ లక్ష్మి శ్రీనివాసా మ్యాన్ పవర్ కార్పొరేషన్ (టిటిడి) జనరల్ మేనేజర్ శ్రీ రామ్ కుమార్, టిటిడి సివిల్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బాలాజి, స్విమ్స్ జనరల్ మేనేజర్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ వి.రాజశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సఫాయి కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శనేశ్వర ఆలయంలోఅభిషేకం, విశేష పూజలు

ప్రజా భూమి, రామచంద్రపురం





తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసిన శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ శనీశ్వర స్వామివారికి ఆలయ అర్చకులు తైలాభిషేకం, పాలు, పెరుగు, వెన్న,తేన, నెయ్య, గంధం, విభూది,పసుపు, కుంకుమ వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అభిషేకం లో ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని , నవగ్రహ దోషాలు కలిగిన భక్తులు పాల్గొన్నారు. శని దోష నవగ్రహ దోష నివారణకు ప్రత్యేక హెూమాలు చేశారు. ఆలయ ఆవరణలో వెలిసి ఉన్న అభయ హస్త శ్రీ ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ శనివారం శ్రీ శనీశ్వర స్వామివారి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకంలో పాల్గొంటే శని దోషాలు తొలగిపోతాయిన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పల్లె పండుగల్లో పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప

ప్రజాభూమి,మడకశిర:



రాష్ట్రంలో అభివృద్ధి కోసం గత ఐదేళ్లుగా ఎదురైన ప్రతికూలతలు ఇప్పుడు అధిగమిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర కుంచిట్టిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, మనుండల కన్వీనర్ దాసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం రొళ్ల మండలం కాకి, దొడ్డేరి, రోళ్ల గ్రామపంచాయతీలలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో స్థానిక అధికారులతో కలిసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ,గతంలో రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక మార్పులు వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పనులకు శ్రీకారం చుట్టబడిందని చెప్పారు.ఇది గ్రామాలకు నిజమైన పండుగగా మారిందని వెల్లడించారు.గ్రామాల అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎటువంటి అడ్డంకులు అభిప్రాయపడ్డారు. అనంతరం పంచాయతీలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఏపీవో ఓబుళ్లప్ప, తదితరు అధికారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవి చౌక్ కనకదుర్గమ్మ వారి ఆలయ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయలు వరకు విరాళం అందజేత...

### అయ్యప్ప స్వాములందరికీ 41 రోజులు పాటు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు... విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

ప్రజాభూమి, గోకవరం




గోకవరం దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని, ఆలయ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దేవిచౌక్ ఆలయం వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనకదుర్గ అమ్మవారి మహిమలు చాలా గొప్పవని, అమ్మవారి ప్రతి కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా తండోపతండాలుగా హాజరయ్యారని, ఇటీవలే భక్తులు ఇచ్చిన ఏడు లక్షల విరాళంతో పాటు తాను 14 లక్షలు విరాళం ఇచ్చి 21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం చేయించడం జరిగిందన్నారు. అలాగే వచ్చే ఏడాది అమ్మవారికి 75 లక్షలు వ్యయంతో బంగారు చీర, అస్తముద్రిక చేయించడానికి సంకల్పించామని, భక్తుల నుంచి కూడా విరాళాలు వస్తున్నాయన్నారు. గత ఏడాది అమ్మవారి రథం తయారికి తాను ను15 లక్షల రూపాయలు కమిటీ వారికి అందజేశానని తెలిపారు. త్వరలోనే అత్యంత సుందరంగా రథం తయారవుతుందని పేర్కొన్నారు. అలాగే ధ్వజస్తంభం ఏర్పాటుకు కూడా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మవారి ఉత్సవలకు, అన్నసంతర్పణ, ప్రోగ్రామ్స్ నిర్వహించిన కళాకారులకు సుమారు 15 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. కనకదుర్గమ్మ వారి ఆలయానికి దాదాపు కోటి రూపాయల వరకు విరాళం ఇచ్చానని తెలిపారు. అలాగే వీరభద్ర గద్దెలోని దుర్గమ్మ ఆలయ వద్ద అన్న సంతర్పణకు లక్ష 70 వేల రూపాయలు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించరన్నారు. అలాగే గణపతి నవరాత్రులకు వివిధ మండపాలకు ఆరు లక్షల రూపాయలు విరాళం ఇచ్చానన్నారు. కుల మతాలకతీతంగా కష్టమని తన వద్దకు ఎవరు వచ్చిన వారికి సాయం చేసి తిరిగి పంపిస్తున్నానని అన్నారు. అలాగే గోకవరం మండలంలో అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములందరికీ 41 రోజులు పాటు స్థానిక సత్య కృష్ణ కళ్యాణ మండపం వద్ద ప్రతిరోజు మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నానని, బుధవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అయ్యప్ప స్వాములు బీక్ష లో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డా వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా నుకేశ్వర విజయ కళ్యాణ్, దేవి చౌక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# భవిష్యత్తులో ఎలాగూ జరుగుతుంది



'నా అభిప్రాయాలు నా పిల్లలపై రుద్దను. అలా చేయడం కూడా సబబు కాదు. ఇప్పుడున్న రోజుల్లో ఎవరి ఆలోచనలు వారి కుంటున్నాయి. వాళ్ల కెరీర్ గురించి వాళ్లు ఆలోచించుకునే వాతావరణాన్ని మనం కల్పించాలి. అంతే తప్ప.. ఇది చెయ్.. అది చెయ్.. అంటూ వాళ్ల ఆలోచనలకు అడ్డు చెప్పకూడదు' అంటున్నారు ఎన్టీఆర్. ఆయన కథానాయకుడిగా నటించిన 'దేవర' చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఇటీవల ఎన్టీఆర్ అమెరికా లాస్ ఎంజెలిస్ వెళ్లారు. అక్కడి మీడియా సమావేశంలో తన కుమారుల గురించి, వారి భవిష్యత్ గురించి తారక్ మాట్లాడారు. 'అభయ్, భార్గవ్ ఇద్దరి మధ్య ఎంతో వ్యత్యాసం ఉంది. వయసు పరంగా వాళ్లు చాలా చిన్నపిల్లలు. ప్రస్తుతం చదువుకుంటున్నారు. భవిష్యత్‌లో కూడా వాళ్లను 'సినిమాల్లోకి రండి.. యాక్టింగ్ నేర్చుకోండి..' అని బలవంతపెట్టను. నాకు ప్రేరణ నా తల్లిదండ్రులే. వాళ్లెప్పుడు నన్ను ఆ విధంగా ట్రీట్ చేయలేదు. 'వాడేదో సాధించాలనుకుంటున్నాడు.. చేయనీ..' అని నా మానన నన్ను వదిలేశారు. నేనూ నా పిల్లల విషయంలో అలాగే ఉంటా. అయితే.. నా వృత్తి గురించి నా పిల్లలకు తెలుసు. నన్ను వాళ్లు నటుడిగా చూస్తున్నారు. భవిష్యత్తులో వాళ్ల నాన్నలాగే వాళ్లూ హీరోలం కావాలని కోరుకుంటారు. అది ఎలాగూ జరుగుతుంది.' అంటూ చెప్పుకొచ్చారు తారక్.

# అనుభూతినిచ్చిన సినిమా



''విశ్వం' సినిమాలో అన్నీ వైవిధ్యంగా ఉంటాయి. ముఖ్యంగా నా పాత్ర కొత్తగా ఉంటుంది. ఛాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర చేశాను. శ్రీనువైట్ల డైరెక్షన్ డిఫరెంట్‌గా ఉంటుంది. నా పాత్రని చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారాయన. ఆయన డెడికేషన్‌కి ఎవరైనా హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ఈ సినిమాలో చాలా పాత్రలుంటాయి. అందరినీ మోటివేట్ చేయడమంటే సామాన్యమైన విషయం కాదు. శ్రీనువైట్ల వల్లే ఈ సినిమాలో బాగా నటించగలిగాను. ముఖ్యంగా ట్రైన్ ఎపిసోడ్ సినిమాలో హైలైట్‌గా ఉంటుంది.' అని కథానాయిక కావ్య థాపర్ అన్నారు. గోపీచంద్ సరసన ఆమె నటించిన చిత్రం 'విశ్వం'. శ్రీనువైట్ల దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయా స్టూడియోస్ కలిసి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా కావ్య ఆదివారం విలేకరులతో ముచ్చటించింది. 'ముందుగా ఈ సినిమాను చిత్రాలయా బ్యానర్ స్టార్ట్ చేసింది. ఆ తర్వాత ప్రతిష్టాత్మక పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భాగం అయ్యింది. దాంతో సినిమా రేంజ్ పెరిగింది. నిర్మాణ విలువలు చాలా హైప్‌లో ఉంటాయి. రేపు థియేటర్‌లో మీరే చూస్తారు.' అని తెలిపింది కావ్య థాపర్. 'గోపీచంద్ చాలా కామ్ గోయింగ్. సెట్‌లో తన పనేదో తాను చేసుకుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. సాంకేతికంగా కూడా ఈ సినిమా ఉన్నతంగా ఉంటుంది. హిమాచల్, మనాలి వంటి ప్రాంతాల్లో వర్క్ చేయడం చాలా కష్టం. యూనిట్ సహకారంతో అక్కడి షూటింగ్ పూర్తి చేయగలిగాం. నటిగా నాకు గొప్ప అనుభూతి కలిగించిన సినిమా 'విశ్వం' ' అని కావ్యాథాపర్ చెప్పారు.

# షూటింగ్‌కి ముందే హీటెక్కిస్తున్న స్పిరిట్





ప్రభాస్ 'స్పిరిట్' సినిమా షూటింగ్ ఇప్పటివరకూ మొదలుకాలేదు. కానీ సినిమాపై వస్తున్న వార్తలు మాత్రం అభిమానులకే కాక, సగటు ప్రేక్షకులకు కూడా హీట్ పుట్టిస్తున్నాయి. ఇప్పటికే 'స్పిరిట్'లో సైఫ్‌అలీఖాన్, కరీనాకపూర్ నటిస్తున్నారనీ, ఈ భార్యభర్తలిద్దరూ ఇందులో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు పోషిస్తున్నారని వార్తలు వచ్చాయి. వాటిని నిజం చేస్తూ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే ఈ జంటను కలిశారు. వారికి కథ, పాత్రలు కూడా వివరించినట్టు టీటౌన్ సమాచారం. ఇదిలా వుంటే.. ఇప్పుడు ఏకంగా మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఈ సినిమాలో భాగం కానున్నారన్న వార్త అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నది. అయితే.. ఇప్పటివరకూ వీటిపై అధికారిక ప్రకటనలు మాత్రం రాలేదు. వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది. సందీప్‌రెడ్డి వంగా మార్క్ యాక్షన్ సీన్స్, వైల్డ్ ఎలిమెంట్స్‌తో హాలీవుడ్ స్థాయిలో 'స్పిరిట్' తెరకెక్కనున్నదనీ, దాదాపు 400కోట్ల నిర్మాణ వ్యయంతో సందీప్ ఈ సినిమాను నిర్మించనున్నారని సమాచారం. టి.సిరీస్, భద్రకాళి పిక్చర్స్ కలిసి నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడు.



# దేవకీనందనుడి ఆగమనం

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా రూపొందుతోన్న యాక్షన్ ఎంటర్టైనర్ 'దేవకీ నందన వాసుదేవ'. అర్జున్ జంధ్యాల దర్శకుడు. సోమినేని బాలకృష్ణ నిర్మాత. నవంబర్ 14న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ని, టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ కథలో సోల్ చాలా డెప్త్‌గా ఉంటుందని, దర్శకుడు అర్జున్ జంధ్యాల సినిమాను అద్భుతంగా తీశారని, కథానాయిక మానస వారణాసి ఛాలెంజింగ్ రోల్ చేసిందని, కచ్చితంగా హిట్ సినిమా అవుతుందని హీరో అశోక్ గల్లా నమ్మకం వెలిబుచ్చారు. 'మేం కొత్తవాళ్లమే అయినా మంచి అవుట్‌పుట్‌తో వస్తున్నాం. మా సినిమా రిలీజ్ టైమ్‌లోనే మట్కా, కంగువా సినిమాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. అయినా సరే.. మా సినిమా మాదే. కంటెంట్‌ని నమ్మి చేసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం. ప్రశాంత్ వర్మ కథ, సాయిమాధవ్ బుర్రా పదునైన సంభాషణలు, భీమ్స్ సిసిరోలియో ఆకట్టుకునే బాణీలు ఈ సినిమాకు హైలైట్ కానున్నాయి. మా హీరో అశోక్ గల్లాని హీరోగా మరోస్థాయిలో నిలబెట్టే సినిమా ఇది' అని నిర్మాత బాలకృష్ణ చెప్పారు. కృష్ణుడి నేపథ్యంలో కథ నడుస్తుందని, కథలో చక్కని డివోషనల్ టచ్ ఉంటుందని, ఆరంభం నుంచి ముగింపు వరకూ ప్రతి పాత్రా హైలైట్ అయ్యే సినిమా ఇదని దర్శకుడు తెలిపారు. ఇంకా కథానాయిక మానస వారణాసి కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: ప్రసాద్ మూరెళ్ల, రసూల్ ఎల్లోర్, సమర్పణ: నల్లపనేని యామిని, నిర్మాణం: లలితాంబిక ప్రొడక్షన్స్.

# అప్పుడో ఇప్పుడో ఎప్పుడో..



నిఖిల్ హీరోగా, సుధీర్‌వర్మ దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్‌కి 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. ఈ ఏడాది దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. నిఖిల్ స్టైలిష్‌గా, రుక్మిణీ వసంత్ గ్లామరస్‌గా.. ఇద్దరూ కలిసి నడుస్తూ ఈ లుక్‌లో కనిపిస్తున్నారు. సుధీర్‌వర్మ, నిఖిల్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన స్వామిరారా, కేశవ చిత్రాలను మించేలా ఈ సినిమా ఉంటుందని, కచ్చితంగా వీరిద్దరికీ ఇది హ్యాట్రిక్ హిట్ అవుతుందని నిర్మాత నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంశ కౌశిక్, హర్ష చెముడు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రిచర్డ్ ప్రసాద్, సంగీతం: కార్తీక్, నేపథ్య సంగీతం: సన్నీ.ఎం.ఆర్, సహనిర్మాతలు: యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రహ్మణ్యం, సమర్పణ: బాపినీడు, నిర్మాణం: ఎస్.వి.సి.సి.ప్రొడక్షన్స్.

# సెలబ్రిటీ ట్విస్ట్ అందరికీ నచ్చింది




'మా మనవడు పరుచూరి సుదర్శన్ కథానాయకుడిగా వచ్చిన 'మిస్టర్ సెలబ్రిటీ' సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. సెలబ్రిటీలపై పుకార్లు, వాటి పర్యవసానాలపై కథను అల్లుకొని దర్శకుడు రవికిశోర్ సినిమాను అద్భుతంగా తీశాడు. ట్విస్ట్ కూడా అందరికీ నచ్చింది. కొత్త కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుంది. చూడనివారుంటే చూడండి.' అని ప్రఖ్యాత రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మనవడు పరుచూరి సుదర్శన్ హీరోగా పరిచయం అయిన చిత్రం 'మిస్టర్ సెలబ్రిటీ'. రవికిశోర్ దర్శకుడు. చిన్న రెడ్డయ్య, ఎన్.పాండురంగారావు నిర్మాతలు. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ చిత్రయూనిట్‌కి అభినందనలు అందించారు. కథను నమ్మి చేసిన సినిమా ఇదని, నటుడిగా సుదర్శన్‌కి మంచి గుర్తింపు రావడం ఆనందంగా ఉందని, వరలక్ష్మీ శరత్‌కుమార్ పాత్ర సినిమాకు ప్రధాన బలమని దర్శకుడు చెప్పారు. ఇంకా నిర్మాత పాండురంగారావు కూడా మాట్లాడారు.

# అల్ట్రా మోడ్రన్ యాక్షన్ థ్రిల్లర్



జ్యోతి పూర్వ్యాజ్ ప్రధాన పాత్రలో 'కిల్లర్' పేరుతో ఓ యాక్షన్ థ్రిల్లర్ రూపొందనుంది. పూర్వ్యాజ్ స్వీయ దర్శకత్వంలో ప్రజయ్ కామత్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఆదివారం ఈ చిత్రం టైటిల్‌తో పాటు మోషన్ పోస్టర్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. పవర్ ఫుల్ లేడీ, గన్, చెస్ కాయిన్స్‌తో ఆల్ట్రా మోడ్రన్‌గా ఈ పోస్టర్‌ని మేకర్స్ డిజైన్ చేశారు. దర్శక, నిర్మాత పూర్వ్యాజ్ ఈ చిత్రలో ఓ కీలక పాత్రలో కూడా కనిపించనున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, నిర్మాణం: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్‌ఆర్.



# మూడో పార్ట్‌లో ముగ్గురుగా?

కంగనా రనౌత్ కెరీర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన సినిమా 'తను వెడ్స్ మను'. కథానాయికగా కంగనాకు స్టార్ స్టేటస్‌ని కట్టబెట్టిన సినిమా ఇదే. ఇందులో కంగనా, మాధవన్‌ల నటనను ఎవరూ మరిచిపోలేరు. ఆనంద్ ఎల్.రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి నేటికీ ఫ్యాన్స్ ఉన్నారు. ఈ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన 'తను వెడ్స్ మను రిటర్న్స్' కూడా మంచి హిట్ అయిన విషయం తెలిసిందే. త్వరలో 'తను వెడ్స్ మను' మూడో పార్ట్ రానున్నట్టు బీటౌన్‌లో వార్తలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో.. ఆ వార్తలు నిజమేననీ, పార్ట్ 3కి సన్నాహలు జరుగుతున్నాయని దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ సినిమా విషయంలో ఆసక్తిని రేకెత్తిస్తున్న మరో విషయం ఏంటేంటే.. ఈ మూడో పార్ట్‌లో కంగనా ఏకంగా త్రిపాత్రాభినయం చేస్తున్నదట. మూడు భిన్నమైన పాత్రల్లో ఆమె కనిపించనున్నట్టు బాలీవుడ్ మీడియా కోడై కూస్తున్నది. ఇది కంగనా అభిమానులకు నిజంగా శుభవార్తే.

# భారతీయ జెండా ఓ ఖడ్గం



శ్రీకాంత్, రవితేజ, ప్రకాశ్‌రాజ్ ప్రధానపాత్రధారులుగా కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన 'ఖడ్గం' చిత్రం ఎంతటి విజయాన్ని సాధించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. 22 ఏండ్ల క్రితం విడుదలైన ఈ చిత్రానికి నేటికీ అభిమానులున్నారు. త్వరలో ఈ సినిమా మళ్లీ రీరిలీజ్‌కి ముస్తాబవుతున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. భారతీయ జెండా ఒక 'ఖడ్గం' అనే ఉద్దేశంతో ఈ సినిమాకు ఆ పేరు పెట్టామని, ఆనాడు ఈ సినిమాకు అన్ని విధాలా సహకరించిన నిర్మాత మధుమురళికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కృష్ణవంశీ అన్నారు. దేశభక్తి నేపథ్య చిత్రాలన్నింటిలో 'ఖడ్గం' గొప్ప సినిమాఅనీ, తన జీవితంలో మరిచిపోలేని సినిమా ఇదని హీరో శ్రీకాంత్ చెప్పారు. ఇంకా ఇందులో కీలక పాత్రలు పోషించిన శివాజీరాజా, షఫీ కూడా మాట్లాడారు.



# మిస్టర్ ఇడియట్ సెలబ్రేషన్స్

అగ్రహీరో రవితేజ తమ్ముడి తనయుడు మాధవ్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'మిస్టర్ ఇడియట్'. సిమ్రాన్ శర్మ కథానాయిక. గౌరీ రోణంకి దర్శకత్వంలో జె.జె.ఆర్.రవిచంద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబర్‌లో సినిమా థియేట్రికల్ రిలీజ్ కానుంది. ప్రమోషన్‌లో భాగంగా విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా రీసెంట్‌గా విడుదల చేసిన 'కాంతారా కాంతారా..' సాంగ్, ట్రైలర్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ని ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజ్‌లో జరిపారు. తమ ఆనందాన్ని కళాశాల విద్యార్థులతో చిత్ర టీమ్ షేర్ చేసుకున్నారు. ఇదే కాలేజ్‌లో ఈ సినిమా షూటింగ్ జరిపామనీ, ఆ క్షణాలు తన జీవితంలో మరిచిపోలేనివని హీరో మాధవ్ అన్నారు. షూటింగ్ టైమ్‌లో మీరంతా ఎంతో సహకరించారనీ, సినిమా మీకందరికీ నచ్చుతుందనీ డైరెక్టర్ గౌరీ రోణంకి నమ్మకం వెలిబుచ్చారు. టీమ్ అంతా ప్రాణంపెట్టి పనిచేశారని, హీరో మాధవ్ భవిష్యత్‌లో పెద్ద స్టార్ అవుతాడని నిర్మాత జె.జె.ఆర్.రవిచంద్ నమ్మకం వ్యక్తం చేశారు. ఇంకా కథానాయిక సిమ్రాన్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్, రంగస్థలం మహేశ్ కూడా మాట్లాడారు.

# మొదట్లో బాధపడ్డా.. ఇప్పుడు అలవాటు పడ్డా..



దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ గుర్తింపు సాధించింది అందాలభామ ప్రియమణి. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా ఉన్నది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడింది. 'నేను మతాంతర వివాహం చేసుకున్నాను. దాంతో నాపై వచ్చినన్ని ట్రోల్స్ ఎవరి మీదా రాలేదు. నేనేదో దేశద్రోహం చేసినట్టు రెచ్చిపోయి మరీ కామెంట్లు పెట్టేవారు. మనసులు కలవడానికి కుల మతాలు అడ్డుకావు. ముస్తాఫా రాజ్ నాకెంతోకాలంగా తెలుసు. మా అభిప్రాయాలు, అభిమతాలు కలిశాయి. పెద్దల అంగీకారం లభించింది. ఎనిమిదేండ్ల క్రితం ఇద్దరం పెళ్లితో ఒకటయ్యాం. ఈ రోజుకు కూడా మా పెళ్లి విషయంలో ట్రోల్స్ వస్తూనే ఉన్నాయంటే నమ్ముతారా!? మొదట్లో ఈ ట్రోల్స్ వల్ల బాధపడేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయా.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. 'జవాన్'తో గత ఏడాది ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మైదాన్, ఆర్టికల్ 370 చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఓటీటీలో విడుదలైన 'భామాకలాపం 2'కు మాత్రం మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు.

# వంట ఏజన్సీల సమస్యలు పరిష్కరించాలి

## ఎస్టీయు రాష్ట్రనాయకులు పి. రమణారెడ్డి, యు. సుబ్రమణ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల:




సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మధ్యాహ్న భోజనపథకం సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, సిపియస్ రాష్ట్ర కమిటీకన్వీనర్ యు.సుబ్రమణ్యం ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యంలు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సవ్యంగా సాగాలంటే పేరుకుపోయిన వంట ఏజన్సీల సమస్యలు పరిష్కరించినపుడే సాధ్యమవుతుందన్నారు. వంట ఏజన్సీలకు చెల్లించే నెలవారీ గౌరవవేతనం 2వేలు,3వేలు ఏమూలకు సరిపోతాయో ఆలోచించాలన్నారు. గౌరవవేతనం కనీసం 6వేలు అయినా చెల్లించాలన్నారు. వంటఛార్జీల నిమిత్తం ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5-88, ప్రాథమికోన్నత మరియు హైస్కూల్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.8-57 వంతున చెల్లిస్తున్నారని, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత పరిస్థితులలో ఈ ధరలతో నాణ్యమైన,రుచికరమైన కూరలు,వంటలు ఎలా అందించగలరో ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలన్నారు. నేటి ధరలకు అనుగుణంగా వంట ఛార్జీలను ప్రాథమికపాఠశాలల విద్యార్థులకు కనీసం రూ.10లు,ప్రాథమికోన్నత హైస్కూల్ వారికి రూ.17లు చెల్లించినపుడే సాధ్యపడుతుందన్నారు.అదే విధంగా బియ్యంలో కూడా నాణ్యత లేనందున పిల్లలు సరిగా తినలేకున్నారని,కావున నాణ్యమైన సన్నరకం బియ్యం సరఫరా చేయాలన్నారు.మెనూ మాత్రం ఆకర్షణీయంగా రూపొందించి, అమలులోని ఇబ్బందులను గుర్తించి,తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద,బడుగు, బలహీన,మధ్యతరగతి వర్గాల పిల్లలకు నాణ్యమైన,రుచికరమైన భోజనం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు వాకా చంద్రశేఖర్, బాలరాజు, సుబ్బారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గురయ్య, వెంకటరామయ్య, శ్రీనివాసులు, మూల రామ క్రిష్ణారెడ్డి, మండల నాయకులు రవీంద్రబాబు, పుల్లయ్య, బాలఓబయ్య, జయరామిరెడ్డి, ప్రదీప్ పాల్గొన్నారు.

# సీఎం చొరవతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక ఉచితం

## - హర్షం వ్యక్తం చేసిన జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టిడిపి కడప జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎద్దుల బండి ద్వారా ఇసుకను తోలుకునేవారు. సొంత అవసరాలకు ట్రాక్టర్ ద్వారా ఇసుకను ఉచితంగా తోలుకోవచ్చని చెప్పడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత, స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను తరలించవచ్చని గనుల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వేంపల్లె ప్రజలు నిర్మాణ పనుల అవసరాలకు ఇసుకను ఉచితంగా తోలుకోవచ్చని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పునాదులలో నింపడానికి మట్టి కూడా ఉచితంగా తోలుకోవచ్చని తెలిపారు. ఉచిత ఇసుక విధానం వల్ల గృహ నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని టీడీపీ కడపజిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు.

# వర్షాలకు నేలకొరిగిన చౌడు మిద్దె

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి 7 వ వార్డ్ రజక వీధి పంచాయితీ ఆఫీస్ ఎదురు సందులో నివాసం ఉంటున్నటువంటి నాగులు గాళ్ళ గురు ప్రసాద్ బట్టలుతుకుని జీవనం సాగిస్తున్నటువంటి వ్యక్తి బాడిగకు ఉన్నటువంటి ఇండ్లు మొత్తం గత నాలుగైదు రోజుల్లో పడిన వర్షాలకు కూలిపోయింది. ఆ ఇంట్లో సామాగ్రి మొత్తం అలానే ఉండిపోయింది, అతని కుటుంబం రోడ్డు మీద పడిపోయారు. ఫ్రిజ్,టీవీ, గ్యాస్, బియ్యం, వంట సామగ్రి మొదలగునవి మట్టి కింద పడి నాశనం అయ్యాయి. ఇది తెలుసుకున్న టువంటి స్థానిక టిడిపి నేతలు ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, శేషారెడ్డి , చైతన్య , యాసిన్ , గంగాధర రెడ్డి, రాహూల్ మొదలగు వారు దాన్ని పరిశీలించి తగిన న్యాయం చేస్తామని తహసిల్దార్ కు రెఫర్ చేస్తామని తెలియచేసారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి- గత పాలనలో నోచుకోని వైనం

## - సిసి రోడ్డు ప్రారంభానికి భూమిపూజ- టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి అన్నారు. శనివారం మండలం లోని అలిరెడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభిం చేందుకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్ల ఏర్పాటుకు పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత వైకాపా పాలనలో గ్రామాల్లో అభివృద్ధి నోచుకోని వైనం దాపురించిందన్నారు. గతంలో గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసిందేమి లేదన్నారు. సిఎం చంద్రబాబు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. అలాగే పులివెందుల టిడిపి ఇంఛార్జి బీటెక్ రవి మండలాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర, బాలకృష్ణారెడ్డి, వేమాకుమార్, డక్కారమేష్, మడక శ్రీను, జబీబుల్లా, సయ్యద్ పీరా పాల్గొన్నారు.

# పోలీస్ యాక్ట్30 ఆచరణలో ఉంది.

## ప్రజలు యాక్టు నిబంధనలకు అనుకూలంగా వ్యవహరించాలి

ప్రజా భూమి ముద్దనూరు



పంచాయతీలో పోలీస్ 30 యాక్ట్ అమలవుతుంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు శనివారం మార్చ్ నిర్వహించారు. గత నాలుగు రోజులుగా మేజర్ పంచాయతీలో మూడు మద్యం షాపు నిర్వాహణలో జరుగుతున్న ఆదిపత్య పోరు లో పోరులో భాగంగా జిల్లా ఉన్నత అధికారుల అధికారుల ఆదేశానుసారం గ్రామంలో పోలీస్ యాక్ట్ 30 అమలు అవుతుండడంతో జమ్మలమడుగు డి.ఎస్.పి, స్థానిక సీఐ, ఆధ్వర్యంలో రాపిడ్ పోలీస్ లు మీద మండలాల సిఐలు, పోలీసులు శనివారం గ్రామంలో పోలీస్ స్టేషన్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు కవాతు నిర్వహించి ఎక్కడ కానీ అవాంఛనీయ సంఘటన జరిగితే పోలీస్ 30 యాక్ట్ చట్టం ప్రకారం ఎవరి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నూతన ఇసుక విధానం అమలుపై రైతులు హర్షం

**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఉచిత ఇసుక విధానం అమలుతో పేదలకు న్యాయం జరుగుతుంది**

**తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకువచ్చిన నూతన ఇసుక విధానంపై ఒంటిమిట్ట మండలానికి చెందిన తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం కు వెనుకవైపున ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విశ్వ విధానం అందరికీ ఆమోదయోగ్యంగా, లావదాయకంగా ఉందని అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ చేశారని, నూతన మద్యమ విధానాన్ని చేపట్టారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టేందుకు కసరత్తు చేస్తూ ఉన్నారని తెలిపారు. దీపావళి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, ఉచిత గ్యాస్ సిలిండర్లు, సంక్రాంతికి విద్యార్థులకు అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహిస్తూ ఉన్నారని తెలిపారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో ఇసుక దొరకక ప్రజలు ఇబ్బంది పడ్డారని, మద్యం రేట్లు విపరీతంగా పెరగడంతో ప్రజలకు తోట గడవడానికి కూడా కష్టంగా ఉండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డే రమణ, మండపం పల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష, ఎస్ శివశంకర్ రెడ్డి, టిడిపి యువ నాయకులు ముద్దుకృష్ణ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భాస్కర్, కృష్ణయ్య, వీరాంజనేయరెడ్డి, రోశయ్య, బిజెపి మాజీ అధ్యక్షులు గంగిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, తమ్మిశెట్టి ఐవారయ్య, కత్తి చంద్ర, బి శ్రీను, సర్పంచు చిన్న మండల ఉపాధ్యక్షులు జి మౌలాలి,, మండల పరిధిలోని టిడిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతోనే ఉపాధి అవకాశాలు

## - తహాశీల్దార్ హరినాథ్ రెడ్డి, సీఐ. సురేష్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



సాంకేతిక విద్యా ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయాని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి, సీఐ సురేష్ రెడ్డి, ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావులు పేర్కొన్నారు. శనివారం స్థానిక కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐలో విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్కువ వ్యవధిలోనే నైపుణ్యం పెంపొందించుకొని ఉపాధి పొందడానికి పారిశ్రామిక శిక్షణ సంస్థలు దారి చూపుతాయాని చెప్పారు. ఐటిఐ శిక్షణ పూర్తి చేసిన వారికి ఎక్కువగా పరిశ్రమలు ఉత్పాదక తయారి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయాని చెప్పారు. సాంకేతిక పోస్టుల్లో సింహభాగం సంబంధిత ట్రేడుల్లో ఐటిఐ చదువుతున్న వారితోనే భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఐటిఐ పూర్తి చేసిన యువతకు రైల్వేలు, సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, నీటి పారుదల, వృతి విద్య విభాగం సాంకేతిక విభాగంకు చెందిన ప్రభుత్వ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. అనంతరం సిఐ సురేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో కూడ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తును నాశనం చేసుకోకుండా మంచి మార్గంలో నడవాలని కోరారు. అనంతరం ఐటిఐ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు తాహసిల్దారు హరినాథ్ రెడ్డి, సీఐ సురేష్ రెడ్డిలు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, ఐటిఐ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వలన రైతన్న కంట కన్నీరు

ప్రజాభూమి ,వేముల



బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి జిల్లాలో తీవ్ర ప్రభావం చూపడంతో వేముల మండల వ్యాప్తంగా గత ఆరు రోజుల క్రితం నుంచి పడుతున్న అకాల వర్షాలతో రైతన్నల మనసులో గుబులు ఏర్పడుతుంది.పంట చేతికి వచ్చే సమయంలో బురద పాలు అవుతున్న ఉల్లి పంటను చూసి తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు మండలంలో సాగుచేసిన ఉల్లి రైతులు.రైతన్నలు భూతల్లి నమ్ముకుని పంటల నిమిత్తం లక్షలు పెట్టుబడి పెట్టి సేద్యం నుంచి మొదలుపెడితే,విత్తనాలు,పంట మంచి దిగుబడి కోసం వాడే మందులు,యూరియాలు,పనిచేసే వారి కూళ్లు అని లక్షల పెట్టుబడి పెడతారు రైతన్నలు.అయితే పంట చేతికి వస్తే మరల వారికి రెండింతల ఆదాయాన్ని అందిస్తుంది అనే ఆశాభావంతో ఉంటారు.అందుకోసం మరొక ఆలోచన లేకుండా లక్షల రూపాయలు అప్పు తీసుకొచ్చి పొలానికి పెట్టబడులు పెట్టి రేయింబవళ్లు తేడా లేకుండా పొలంలో చిగురిస్తున్న మొలకులను,పెరుగుతున్న పైరును చూసి రైతులు ఆనందిస్తారు.ఈ ఏడాది భూతల్లి మంచి దిగుబడిని ఇస్తుందని,తమను ఆనందంలో నింపుతుందని రైతులు ఆశతో ఉన్నారు.అయితే తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల రైతు కుదేలవుతున్నారు.ఉల్లి పంట చేతికొస్తే తమ అప్పులన్నీ తీరుతాయని ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో అధిక వర్షాలకు పంట చేజారిపోవడంతో మండల పరిధిలోని ఉల్లి రైతు కుటుంబాలు దుఃఖ సంద్రంలో మునిగిపోతున్నడం చూసి బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కళ్ళ ముందు చేతికొచ్చన పంట చేజారిపోవడంతో,పెట్టుబడుల కోసం చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక కన్నీరు మున్నీరవుతున్నారు రైతన్నలు.గడ్డలు ఊరి,కోసే సమయంలో ఈ వర్షాలు పడడం వలన పొలంలోకి అడుగుపెట్టలేక పోతున్నామని, భూమిలోనీ పంటకళ్ళ ముందే కుళ్ళిపోవటాని చూసి రోదిస్తున్నారు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఉల్లి రైతులు. కాస్త కూస్తో దిగుబడిని ఛేదించి చేతికి వచ్చిన కొందరి రైతుల ఉల్లి పంట లాభాలు దేవుని ఎరుకు కనీసం పెట్టుబడులు కూడా రావని వాపోతున్నారు.కావున మండల వ్యవసాయ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి నష్టాలకు గురైన రైతన్నలను దృష్టిలో పెట్టుకొని తమ సమస్యను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని రైతు చగలేటి గోపాల్,ప్రదీప్ రెడ్డి,గొందిపల్లి గంగులయ్య,లక్ష్మీదేవి,చగలేటి మల్లికార్జున,చగలేటి ఉత్తయ్య,లు కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా మలేరియా అధికారి మనోరమ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణ పరిధిలోని నగరిగుట్టలో జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది శనివారం పర్యటించారు. ఈ సందర్భంగాప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి



అవగాహన కల్పించి, ఆశా కార్యకర్తల నిర్వహిస్తున్న లార్వా సర్వే ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మనోరమ మాట్లా డుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సంద ర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి తెలిపారు. ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని తెలి పారు. తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించా లని ఆమె సూచించారు. పులివెందుల ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఫ్రైడే - డ్రైడే నిర్వహిం చాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలి అని తెలిపారు.ఈ కార్యకమములో మెడికల్ కాలేజీ ఎస్. పి. యం. డిపార్ట్మెంట్ డాక్టర్ కేశవ, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ ఖాజా మొద్దీన్,డాక్టర్ స్నేహ,ప్రతుశ్య, డాక్టర్ శాంత కుమార్,సబ్ యూని ట్ అధికారి సిద్దయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మి కల్యాణి,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎనీ టైం మనీ మాడల్




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని చంద్రగిరి గ్రామపంచాయతీలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి రైతు మహమ్మద్ భాష పొలం లో ప్రకృతి వ్యవసాయ విధానంలో వినూత్న పద్ధతి లో మోడల్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రైన్ భాస్కర్ మాట్లాడుతూఈ మోడల్ తయారీ విధానం నాలుగడుగుల బెడ్లు ఒక అడుగు కాలువ తో మోడల్ తయారుచేసి బెడ్లుకు ఇరువైపులా ఒకవైపు గడ్డ జాతి, ముల్లంగి,క్యారెట్, బీట్రూట్, ఇంకో వైపు బెండకు మొటిక, చిక్కుడు, బెండ పెట్టడం జరిగింది అన్నారు.బెడ్ పై భాగాన ఆకు కూరలు ఒకటి తరువాత ఒకటి గోంగూర, మెంతి, చుక్కాకు,పాలకు మధ్యలో కూరగాయలు మొక్క లు మిరప ,టమోటా, వంగ,మొక్క తర్వాత మొక్క పెట్టడం జరిగింది అన్నారు. చుట్టూ రక్షణ పంటగా జొన్న వేయడం జరిగింది అన్నారు.ఇలా వేసుకోవ డం వల్ల ఆకుకూరలు 15 రోజుల నుంచి ఆదాయం రావడం జరుగుతుంది అన్నారు. తర్వాత గడ్డ జాతి 60 నుండి 90 రోజులకు ఆదాయం రావడం జరుగుతుంది అన్నారు. తర్వాత కూరగాయలు ఇలా నిరంతరం రైతుకు ఆదాయం వచ్చే మోడల్ వేయించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐసుభాని, ఐసిఆర్ పి. ప్రవీణ, లక్ష్మి దేవి, జయలత, ముని లక్ష్మి, పాల్గొన్నారు.

# పురుగు మందుల దుకాణాల తనిఖీ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పురుగులు మందుల దుకాణాలను భూ సంరక్షణ కేంద్రం అధికారి అనిత ఏవోలు బ్రేస్లీ, నాగలక్ష్మి లతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ ను, రికార్డులను పరిశీలించారు. అలాగే పట్టణంలోని ఎరువుల దుకాణాల గోడౌన్ల తనిఖీ,అనంతరం పురుగుల మందులను పరిశీలించారు.ప్రభుత్వం నిషేధించిన పురుగుల మందులను విక్రయించరాదని దుకాణ దారులను సూచించారు.ముఖ్యంగా ఎరువుల దుకాణాలలో గ్లైసిల్ మందు విక్రయించరాదని అలా విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే రిజిస్టర్లలో పొందుపరచని మందులను విక్రయించరాదన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# పోలీసుల తీరు మెరుగుపరచుకోవాలి

## కడప డిఎస్పి వెంకటేశ్వర్లు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ ను కడప జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు శనివారం నాడు ఆకస్మికంగా తనకి చేశారు ఈ సందర్భంగా పలు కేసులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల పనితీరు మెరుగు పలుచుకోవాలని ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలుపరచు కోవాలని సమస్యలతో స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారున్ని గౌరవించాలని తగిన న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై శివప్రసాద్, ఏఎస్ఐ నరసింహులు, హెచ్ సి సుబ్బరాజు, ఎస్సిహెచ్సి ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి

ప్రజాభూమి,హిందూపురం టౌన్



పట్టణంలోని ఉపకారాగారాన్ని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న సౌకర్యాలు, ఉచిత న్యాయ సహాయం, నిందితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎంతమంది నిందితులు ఉన్నారు, ఏ ఏ కేసుల్లో ఉన్నారు, ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, జైలు లో ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు రికార్డులను పరిశీలించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబానికి దూరంగా ఉండాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా కుటుంబ మర్యాద కూడా ఉండదన్నారు. జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తన మార్చుకుని ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి అంజినాయక్, న్యాయవాదులు గోపాలకృష్ణ, నవేరా, అంజనమ్మ , లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి పాల్గొన్నారు.

## లో క్ అదాలత్ తో సత్వర న్యాయం

### అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ

ప్రజాభూమి,హిందూపురం టౌన్



లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా బాధితుల నుండి సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. ఈ విధంగా పలు కేసులకు సంబంధించి ఇరు వర్గాలతో చర్చించి కేసుల పరిష్కారం కోసం సూచనలు చేశారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను సంబంధిత అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా లోక్ అదాలత్ కు వచ్చే అధికారులు ఆ కేసుకు సంబంధించి సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. కాగా స్థానిక రైల్వే రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పరిహారం చెల్లించకుండా హైకోర్టులో కేసు పెండింగ్ ఉండగా తమ వాణిజ్య దుకాణాలను ఆక్రమణల పేరిట తొలగిస్తున్నారని లోక్ అదాలత్ లో పలువురు వ్యాపారులు ఫిర్యాదు చేశారు. అదే విధంగా హిందూపురం పట్టణంలో ఉన్న ప్రైవేటు నర్సింగ్ హోమ్, క్లినిక్ ల నిర్వాహకులు బయో వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తుండటం, పలువురు మున్సిపల్ చెత్త వాహనాలకు బయో వ్యర్థాలను అందజేస్తుండడంతో భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని న్యాయవాది నవేరా లోక్ అదాలత్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, న్యాయవాదులు సుదర్శన్, సిద్ధూ, నాగరాజు రెడ్డి, సంతోషి కుమారి పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

### - మైదు గోళం సర్పంచ్ రామచంద్రారెడ్డి.

ప్రజా భూమి, లేపాక్షి




రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని మైదుగోళం సర్పంచ్ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం మైదు గోళం గ్రామంలో రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా నగరిగెర ప్రధాన రహదారి నుండి మైదు గోళం గ్రామం వరకు రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా రహదారికి అవసరమైన నిధులను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం రహదారి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఈ ఓ ఆర్ డి ఆనంద్, పంచాయితీ కార్యదర్శి నాగరాజులతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్తీలకు పాల్పడితే సహించేది లేదు

### -కాలం చెల్లిన పదార్థాలు సీజ్-కేసు నమోదు-ఆహార భద్రత అధికారిణి తస్లీం

ప్రజాభూమి, హిందూపురంటౌన్



వ్యాపారులు ఎక్కువ ధనార్జన కోసం ఆహార పదార్థాల్లో కల్తీలకు పాల్పడితే సహించేది లేదని ఆహార భద్రత అధికారిణి తస్లీం హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఆహార భద్రత అధికారిణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ధనలక్ష్మి రోడ్డులో ఓ షాపులో ఆహార పదార్థాలను పరిశీలన చేశారు. తయారీ తేదీ లేని కారం పూసిన వేరు శెనక్కాల పాకెట్ ను సీజ్ చేశారు. అదే విధంగా వివిధ పేర్లతో తయారు చేసిన మిఠాయిలను పరిశీలన చేసి తయారీ తేదీ తో పాటు ఎన్ని రోజుల వరకు మిఠాయి తినాలి అని ముద్రించిన వాటిని విక్రయించాలని వ్యాపారికి సూచించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలను సైతం విక్రయించడానికి దుకాణంలో ఉండటంతో వాటిని సైతం సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొంతమంది వ్యాపారులు ధనార్జన కోసం ప్రజలు తినే ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారని, కల్తీలకు పాల్పడితే సహించే ప్రసక్తి లేదన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో లభ్యమయ్యే ఆహార పదార్థాలపై కంపెనీ పేరుతో పాటు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ అనుమతులు సైతం ఉండాలన్నారు. అయితే తయారీ తేదీ, గడువు ముద్రించడం లేదని. ముద్రించకపోతే కేసులు నమోదు చేస్తామన్నారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలను దుకాణంలో పెట్టుకుని వాటిని విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. కల్తీ ఆహార పదార్థాలను ఎవరు విక్రయించినప్పటికీ వారిపై ఆహార భద్రత చట్టం మేరకు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

## స్కాట్ క్యాడెట్లకు పలు విషయాలపై శిక్షణ

## అత్యవసర సమయాల్లో ఎదుటివారిని రక్షించడమే క్యాడెట్ల లక్ష్యం

### స్కాట్స్ అండ్ గైడ్ జిల్లా కార్యదర్శి గిరిధర్.

ప్రజాభూమి, లేపాక్షి





అత్యవసర సమయాల్లో ఎదుటివారిని రక్షించడమే స్కాట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్ల ప్రధాన లక్ష్యం కావాలని స్కాట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి నీరు గంటి గిరిధర్ క్యాడెట్లకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు నేతృ త్వంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే తృతీయ సోపాన్ మరియు రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ రెండవ రోజున క్యాడెట్లకు లీడర్ ఆఫ్ ది కోర్స్ ప్రసాద్, నాగరాజు, నీరు గంటి గిరిధర్లు స్కాట్స్ అండ్ గైడ్ క్యాడెట్లకు రెండవ రోజున పలు అత్యవసర విషయాలపై పలు సూచనలు ,సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా స్కాట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లకు తాళ్ళను ఏ విధంగా ముడి వేయాలో, వాటి వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ప్రయోగాత్మకంగా వివరించారు. దిక్సూచిని ఏ విధంగా వినియోగించాలో, వాటి ఉపయోగాలను కూడా వివరించారు. అదేవిధంగా ప్రమాద సమయంలో బాధితులకు ప్రథమ చికిత్సను ఏ విధంగా అందించాలో ప్రయోగాత్మకంగా వివరించారు. అదేవిధంగా తాళ్ళను ముడివేసి ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ఏ విధంగా కాపాడాలన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. అదేవిధంగా ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్సలు చేయవలసిన విధానాలను తెలిపారు. తృతీయ సోపాన్ రాజ్య పురస్కార్ పరీక్ష క్యాంపుకు హాజరైన 180 మంది క్యాడెట్లకు, శిక్షకులకు లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో భోజన సదుపాయాలను కల్పించారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బిజెపిలో చేరిక

ప్రజా భూమి, లేపాక్షి




మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈడిగ ఆదిమూర్తి శనివారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య సమక్షంలో ఆయన బిజెపి కండువాను కప్పుకున్నారు. మంత్రి సత్య కుమార్ ఆదిమూర్తికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈడిగ ఆదిమూర్తి 40 సంవత్సరాలుగా జాతీయ కాంగ్రెస్ పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేశారు. హిందూపురం నియోజకవర్గంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిలో ఈడిగ ఆదిమూర్తి ఒకరు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి సన్నిహితుడు. అయితే హిందూపురం నియోజకవర్గంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రభావం పూర్తిగా తగ్గడంతో కొన్ని సంవత్సరాలపాటు ఆయన తటస్థంగా ఉండిపోయారు. అయితే ఇటీవల కాలంలో రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ధర్మవరం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో శనివారం రాష్ట్రమంత్రి సత్య కుమార్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఈడిగ ఆదిమూర్తి మాట్లాడుతూ, తాను ఇకపై భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. బిజెపి నాయకులతో కలిసి కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్, మండల అధ్యక్షులు నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి సహకరిస్తాం....

### -గతంలో పేర్కొన్న విధంగా రోడ్డు విస్తరణ చర్యలు తీసుకోవాలి

### -భవన యజమానులకు నష్ట పరిహారం చెల్లించాలి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పట్టణం అభివృద్ధి జరుగుతుంది అంటే దానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని రైల్వే రోడ్డులో ఉన్న భవన యజమానులు పేర్కొన్నారు. అయితే గతంలో చర్చించిన విధంగా కాకుండా మరింత రోడ్డు విస్తరణ చేపడతామంటే సహించే ప్రసక్తే లేదని రైల్వే రోడ్డు భవన యజమానులు స్పష్టం చేశారు. పురపాలక శాఖ పట్టణంలోని రైల్వే రోడ్డు విస్తరణ చర్యలను ప్రారంభించింది. ఈ మేరకు రోడ్డుకు అడ్డంగా ఉన్న భవనాలను పురపాలక శాఖ అధికారులు తొలగిస్తున్నారు. దీంతో పాటు గతంలో పేర్కొన్న విధంగా కాకుండా రోడ్డును అదనంగా పది అడుగుల మేర విస్తరిస్తున్నారని పేర్కొంటూ శనివారం రైల్వే రోడ్డు భవన యజమానులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధమయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు అక్కడికి చేరుకుని భవన యజమానులతో చర్చించారు. ఈ సందర్భంగా భవన యజమానులు సీఐతో మాట్లాడుతూ, గతంలో మున్సిపల్ అధికారులు రైల్వే రోడ్డును 80 అడుగులకు విస్తరణ చేస్తామని పేర్కొన్నారని, ఆ సమయంలో రైల్వే రోడ్ లో ఉన్న భవన యజమానులు అందరూ 80 అడుగుల రోడ్డు విస్తరణకు తాము సహకరించామని, 60 అడుగుల వరకు రైల్వే రోడ్డును విస్తరణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఆ సమయంలో ఉన్న మునిసిపల్ కమిషనర్ భవన యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రోడ్డును 70 అడుగుల వరకు విస్తరణ చేస్తామని, ఇందులో 60 అడుగుల రోడ్డును వేసి, ఇరువైపులా ఐదు, ఐదు అడుగుల ఫుట్ బాత్ ఏర్పాటు చేసే విధంగా తీర్మానం చేశారు. దీంతో రైల్వే రోడ్డులో ఉన్న భవన యజమానులు అందరూ సహకరిస్తామని తెలిపారన్నారు. ఆ సమయంలో భవన యజమానులందరికి నష్ట పరిహారం పురపాలక శాఖ తరపున అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు నష్టపరిహారాన్ని ఇవ్వక పోవడంతో పాటు రోడ్డును 80 అడుగుల వరకు విస్తరణ చేస్తామని అధికారులు పేర్కొంటూ, రోడ్డుకు అడ్డంగా ఉన్న భవనాలను తొలగించడానికి ముందుకు రావడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దీంతో ఆయా భవన యజమానులందరూ కలిసి వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ విషయంపై భవన యజమానులు సిఐ రాజగోపాల్ నాయుడు తో మాట్లాడుతూ, పట్టణాభివృద్ధికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, గతంలో చెప్పిన విధంగా రైల్వే రోడ్డును 70 అడుగుల వరకు విస్తరణ చేయాలని, దీంతోపాటు ఇప్పటి వరకు నష్ట పరిహారం ఇవ్వక పోయినప్పటికీ అభివృద్ధిని ఆశిస్తూ సహకరించామన్నారు. అయితే మున్సిపల్ అధికారులు మా సహకారాన్ని చేతగానితనంగా తీసుకున్నారని, మా భవనాలకు వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని భవన యజమానులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, రైల్వే రోడ్డును 70 అడుగుల వరకు విస్తరణ చేస్తారని, దానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అంతకన్నా ఎక్కువ అడుగులతో రోడ్డు విస్తరణ చేపడతామంటే పోలీస్ శాఖ సైతం ప్రజల పక్షాన నిలుస్తుంది అన్నారు. అంతకన్నా ఎక్కువ విస్తరణ చేపట్టరాదన్నారు. ఈ విషయంపై స్వయంగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని సీఐ హామీ ఇవ్వడంతో భవన యజమానులు శాంతించారు. ఈ కార్యక్రమంలో భవన యజమానుల తరపున జేఈ వెంకటస్వామి, పలువురు భవన యజమానులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ వితరణ...

ప్రజాభూమి,మడకశిర




రొళ్ల మండల పరిధిలోని హనుమంతన పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ (సంతోష్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొళ్ల లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థి తనకుమార్తె మోక్షిత పుట్టిన రోజు సందర్భగా పాఠశాలకు కంప్యూటర్ సిస్టమ్, సి పి యు, మోనిటర్, మౌస్, కీబోర్డ్ లను వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగాప్రస్తుత సమాజంలోవిద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండటం చాలా ముఖ్యమని తెలియజేశారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు మహాదేవప్ప, పాఠశాల విద్యా అభివృద్ధి కమిటీ తరపున పూర్వ విద్యార్థికి సన్మానం చేసివారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చిరంజీవి, చైతన్య పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు పేర్కొన్నారు. శనివారం సరిహద్దు తూముకుంట సమీపంలో వాసవ్యమహిళా మండలి,విప్రో కేర్స్ సహకారంతో కుశాల్ హెల్త్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జబ్బులకు సంబంధించి డాక్టర్ అబ్దుల్ వహీద్ 80 మందికి పైగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. దీని దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చాలామందికి జలుబు, దగ్గ ,జ్వరం ఇలాంటి జనరల్ వ్యాధులు ఎక్కువగా సోకుతున్నాయని, సహజమే అయినప్పటికి చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విప్రో అధికారులు, కుశాల్ క్లినిక్ సిబ్బంది హాజరై సేవలు అందించారు.

## ఉచిత వైద్య శిభిరం


19 న వాసవ్య మహిళా మండలి,విప్రో కేర్స్ సహకారంతో కుశల్ హెల్త్ కేర్ క్లినిక్ ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించి 80 మందికి పైగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేయటం జరిగింది.డాక్టర్ అబ్దుల్ వాహీధ్ గారు మాట్లాడుతూ ఇప్పుడున్న రైనీ సీజన్లో చాలా మందికి జలుబు, దగ్గ ,జ్వరం ఇలాంటి జనరల్ వ్యాధులు ఎక్కువగా ఉండటం సహజమే అయినప్పటికి చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పటం జరిగింది.కుశల్ క్లినిక్ సిబ్బంది పాల్గొని సేవలు అంధిచటం జరిగింది.

## కంటి జబ్బుల పట్ల జాగ్రత్తలు వహించాలి

### -255 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కంటి జబ్బుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు నేహా, భవాని సూచించారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ట్రినిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 275 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 105 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు నిర్ధారించారు. అనంతరం ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా చూపు ప్రసాదించడం ఎంతో మిన్న అన్న నినాదానికి అనుగుణంగా కంటి జబ్బులతో బాధపడుతున్న వారందరికీ చూపు ప్రసాదించాలన్న ఉద్దేశంతో తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెలా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా బెంగుళూరు శంకర్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి శస్త్ర చికిత్స చేయించడంతోపాటు ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గతంలో ఆపరేషన్లు చేయించుకున్న బాధితులకు కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఉషారాణి, వైద్య శిబిర పర్యవేక్షకులు శివ, వాలంటీర్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677